
AL - HILAL

# నెలవంక

మాస పత్రిక

Vol 5, Issue: 29 March - 2009

مجلة الهلال (باللغة التلغوية) – ملحق مجلة البشرى



## హిందూ గ్రంథాల్లో ముహమ్మద్(స)



## పైలకా ద్వీపం



## వేసవి కాలం వచ్చేస్తోంది

IPC
ISLAM PRESENTATION COMMITTEE

﴿ وَلَا تَقْتُلُوا أَوْلَادَكُمْ خَشْيَةَ إِمْلَاقٍ نَحْنُ نَرْزُقُهُمْ وَإِيَّاكُمْ إِنَّ قَتْلَهُمْ كَانَ خِطْئًا كَبِيرًا ﴾ (٣١)

"దారిద్ర్య భయంతో మీ సంతానాన్ని చంపకండి.
వారికీ, మీకూ ఉపాధిని ఇచ్చేది మేమే.
నిశ్చయంగా వారి హత్య మహాపాతకం".

(దివ్య ఖుర్ఆన్- 17:31)



# నెలవంక

(AL-HILAL MONTHLY)

Vol 5, ISSUE: 29
MARCH 2009



CHIEF PATRON
Muhammad Ismail Ansari

GENERAL SUPERVISION
Khalid Al-Sab'a

EDITOR
Muhd. Azeezur Rahman

ASSOCIATE EDITORS
Mujahid Khan Omeri
Syed Abdus Salam Omeri

EDITORIAL BOARD
Abdul Qadir Omeri
Sk Abdus Salam Omeri
Tahera Begum

DESIGN





Noushad Zainulabdeen



PUBLISHED BY
IPC
Islam Presentation Committee
Kuwait



PHONES
Azeezur Rahman
22444117 EXT. 110
Mujahid Khan Omeri
24711141 EXT. 104

FAX
22400057

E-MAIL
nelavanka@ipc-kw.com

WEBSITE
www.ipc-kw.com

P.O.BOX: 1613
SAFAT-13017, KUWAIT




## ఈ సంచికలో....


| | |
|---|---|
| రానున్న రేపటి కోసం | 2 |
| కవితలు | 3 |
| వేసవికాలం వచ్చేస్తోంది | 4 |
| అనురాగ గోపురం | 6 |
| ఫైలకా... | 7 |
| పవిత్ర జీవితం | 8 |
| యూదతత్వం | 9 |
| వేదవేదాంగాల్లో ముహమ్మద్ | 10 |
| ఇస్లాం శిక్షణ | 12 |
| సీరత్ క్విజ్ | 13 |
| మహిళావని | 15 |
| వార్తావాహిని | 16 |
| దేవుడికి కుమారున్నాడా? | 18 |
| ఉత్తరాలు | 20 |





4

9



18




❖ كلمة العدد ❖ أناشيد ❖ هل لله ولد...؟ ❖ البيت المثالي ❖ جزيرة فيلكا ❖ تلخيص الرحيق المختوم
❖ صفات اليهود ❖ محمد في كتب الهندوسية ❖ تربية المهتدين ❖ أسئلة من السيرة ❖ شبهات حول الإسلام
❖ السيدة فاطمة بنت محمد ❖ كيف نستقبل الصيف ❖ رسائل الهلال





بسم الله الرحمن الرحيم

# రానున్న రేపటి కోసం



ప్రవాసాంధ్ర సోదరసోదరీమణులారా!

బ్రతుకు జీవుడా అంటూ సముద్రాలు దాటి వచ్చిన మనలో చాలా మంది చిన్నా చితకా ఉద్యోగాలు చేసుకునే వారే. జీతాలు కూడా చిన్నవే. అయినా వాటితో జీవితాలు చక్కబడతాయనే ఆశ! ఆ ఆశే మనల్ని ఇక్కడ ఆపి ఉంచింది. ఆ ఆశే అమ్మానాన్నలను, ఆలుబిడ్డలను, ఆప్తులను వదలి వచ్చేలా చేసింది.

ఆశల ఆరాటంలో జీవన పోరాటం సాగిస్తున్నా సోదర సోదరీమణులు జ్ఞాపకముంచుకోవలసిన విషయాలు కొన్ని ఉన్నాయి–

ఇది స్పీడు ప్రపంచం. ఉత్థానపతనాలు చాలా వేగంగా జరిగిపోతున్నాయి. 'పొదుపు చర్యల' సాకుతో కంపెనీలు, కార్యాలయాలు ఉద్యోగులపై ఉద్వాసనాస్త్రాన్ని ప్రయోగిస్తున్నాయి. కాబట్టి మనం రానున్న రేపటి కోసం మానసికంగా సంసిద్ధమై ఉండాలి. మన పనితనంపై, తెలివితేటలపై మితిమీరిన విశ్వాసం ఉంటేనే సరిపోదు– ముందు జాగ్రత్త కూడా అవసరమే. మనపై ఆధారపడిన వారిని ఉద్ధరించాలన్న లక్ష్యం ఉన్నప్పుడు, అందరికీ మూలాధారం అయిన వానిపై గట్టి విశ్వాసం కలిగి ఉండాలి.

ఎంత సంపాదిస్తున్నాం? అన్నదే ముఖ్యం కాదు. ఎలా సంపాదిస్తున్నాం? ఎలా ఖర్చుపెడుతున్నాం? ఎలా బ్రతుకుతున్నాం? ఎంత ఆదా చేయగలుగుతున్నాం? ఎందరికి పనికి వస్తున్నాం? అన్నవి కుడా ప్రధానమే. మనం మన సంపదలోనూ, సమయం లోనూ 'శుభం' 'సమృద్ధి' ఉండేలా చూసుకోవాలి.

మనం అహోరాత్రులు శ్రమిస్తూ ఉండొచ్చు. ఈ నిరంతర పరిశ్రమలో మనం శారీరకంగానూ, మానసికంగానూ అలసిపోవచ్చు. జీవితంలో అసంతృప్తి, మానసిక ఒత్తిడి మనల్ని కృంగదీయవచ్చు. అందుకే మధ్యలో మనకు విరామం అవసరం. మన మనసులోని మాటను మనసు విప్పి చెప్పుకోగలిగే ఒక ఉదాత్తుని సన్నిధి అవసరం. తద్వారా మన గుండె తేలికవుతుంది. మతి స్థిమితం కలుగుతుంది. మరుపువల్లగానీ, దౌర్బల్యం వల్లగానీ జరిగే తప్పులను మన్నించే ఒక గొప్ప సంరక్షకుని అండదండలు మనకున్నాయి అనే అభయం మనల్ని ఎంతో ఉత్తేజితుల్ని చేస్తుంది. అందుకే ఆ పరమ ప్రభువు పిలుపు ఇస్తున్నాడు–

"నమాజును స్థాపించండి–పగటి వేళ ఆద్యంతాలలో! రాత్రి పూట కొన్ని గడియల్లోనూ (నమాజు చేయండి). నిశ్చయంగా సత్కర్మలు దుష్కర్మలను దూరం చేస్తాయి. హితబోధను గ్రహించగలిగే వారికి ఇదొక హితబోధిని."

(11:114)

చూశారా! నమాజు ఒక సత్కర్మ! ఎప్పటికప్పుడు మనిషి పాపాలను ప్రక్షాళనం చేస్తూ ఉంటే పుణ్యకార్యం!! ఎంత చల్లని మాట! దీనికి తాత్పర్యంగా మహనీయ ముహమ్మద్(స) "చెప్పండి! మీలో ఎవరి గుమ్మం ముందైనా ఒక పెద్ద ప్రవహించే కాలువ ఉండి, ఆ వ్యక్తి ప్రతి రోజూ అయిదుసార్లు అందులో స్నానం చేస్తూ ఉన్నట్లయితే, అతని శరీరంపై మలినం మిగిలి ఉంటుందా!" అని ప్రశ్నించారు తన సహచరులను. 'లేదు' అని సహచరులు అనగానే, "అయిదు పూటల నమాజు కూడా అటువంటిదే. దాని ద్వారా అల్లాహ్ మనిషి తప్పులను, పాపాలను ప్రక్షాళనం చేస్తాడు" అని శుభవార్త వినిపించారు మహా ప్రవక్త(స). (బుఖారీ, ముస్లిం)



మన ఉపాధి ధర్మ సమ్మతమైనదై ఉండి, మన జీవన రథం ధర్మపథంలో సాగిపోయినపుడు ఎలాంటి సంక్షోభాలనైనా అలవోకగా అధిగమించగలం. అందుకే మనం మన స్వామిని నమ్మి నడుచుకోవాలి. ఎల్లరూ మనల్ని నమ్మేలా నడుచుకోవాలి. రాన్ను రేపటి రోజు మనల్ని ఆదుకునేది ఇదే.

## అందరి ప్రభువు ఒక్కడే

సృష్టి, ఉనికి రహస్యము లా ఇలాహ ఇల్లల్లాహ్
సృష్టిరాసులకు ఆధారము లా ఇలాహ ఇల్లల్లాహ్
సందేహమేలా! ఓ సోదరా! సంశయమేలా! ఓ సోదరీ!

నీకూ నాకూ ఆ ప్రభువే .అవ్వకు తాతకా ప్రభువే
ఆదం హవ్వాకా ప్రభువే అంతిమ ప్రవక్తకా ప్రభువే
వేరే ఎవరో అంటూ వెతుకులాడుతావెందుకు?
వరమే అసలులేదంటూ మురిసిపోతామెందుకు?

వస్త్ర వీగుతూ నడవద్దు రెచ్చిపోతూ నవ్వద్దు
ఎదురులేదు నాకంటూ ఎగిరెగిరి పడవద్దు
విగ్రహారాధన చెయ్యొద్దు చిత్రపటమును మ్రొక్కొద్దు
నీ దేవుడొక్కడేనని గ్రహించి దాటొద్దు హద్దు

సృష్టికర్త ముందు తలొంచి చెయ్యరా దేవుని దాస్యం
క్షమాభిక్షకై చేతులు చాచి అడగరా మోక్షం
స్వర్గవనం నీ గమ్యం. దైవదర్శనం నీ లక్ష్యం
ఈ రెండింటితో అవుతుంది నీ జీవితం ధన్యం

– పిడుగు సుబ్బయ్య

## ఇకనైనా

ప్రతి నిజం, ఒక ప్రాణమే!
ప్రతి అబద్ధం, ఒక శవమే!!

శవాలను పూడ్చేందుకు
శ్మశానమే కాదు
అబద్ధం గుండెల్లో శ్మశానం, శ్మశానమేగా
శవాలను నిరభ్యంతరముగా
అతని గుండెల్లో పూడ్చువచ్చు!
ఎన్ని నిజాల్ని సమాధి చేసి
తనను, శ్మశానంగా మార్చుకున్నాడో
ఎన్ని కుటుంబాల కన్నీటిని తాగి , ఆ జలంలో
స్నానం చేసి, ఈ పేకలమేడ నిర్మించాడో
ఈ మేడ, శ్మశానంలో ఉంది!
అతను శ్మశానంలోనే నివసిస్తున్నాడు!!
అతను మరణిస్తే
వేరే శ్మశానమెందుకు?
వాడి ఇంట్లోనే పూడ్చి
పూలకు బదులు పల్లేర్లు చల్లుదాం!
ఇన్నేళ్ళు శవాలలోనే మనం
శ్మశానంలోనే బ్రతుకుతున్నాం
మన అంతరాత్మలను
స్వచ్ఛమైన నీటిలో గడిగి
పారదర్శక హృదయాలలో వెలుగుదాం! ఇకనైనా!!

మహమ్మద్ ఖాన్
Executive officer, pts.
Gannavaram, Krishna Dist, A.P

## పశ్చాత్తాపం స్వర్గానికి సోపానం

– జీలాన్

మనిషి వల్ల ఏదైనా పాపం జరగడం, ఏదైనా అశ్లీల కార్యం సంభవించడం అసంభవం ఎంత మాత్రం కాదు.

మనిషి ఏదైనా తప్పు చేసి, తన ఆత్మకు అన్యాయం చేసుకున్నప్పుడు అంతరాత్మ అతన్ని నిందిస్తుంది. దైవాగ్రహానికి భయపడమని, చేసిన తప్పును ఒప్పుకోమని, జీవితాన్ని చక్కదిద్దుకోమని హెచ్చరిస్తుంది.

జరిగిన తప్పును, చేసిన పాపాన్ని మనిషి సమర్థించుకోకుండా పశ్చాత్తాప భావంతో క్రుంగి తన తప్పిదాలను క్షమించమని తన ప్రభువును వేడుకుంటే కారుణ్య ప్రభువైన అల్లాహ్ తప్పకుండా క్షమాభిక్ష పెడతాడు. సత్కార్యాలు చేసే సద్బుద్ధిని అనుగ్రహిస్తాడు. స్వర్గానికి మార్గం సుగమం చేస్తాడు.

మనిషి ఎడతెగకుండా పాపాలు చేస్తూ, అంతరాత్మ గొంతును నులిమి తాను చేసిన ఆకృత్యాలపై గర్వపడితే అల్లాహ్ అతని హృదయానికీ, చెవులకూ ముద్రవేస్తాడు. అతని కన్నులపై తెరపడుతుంది. ఆ తర్వాత అతడు హృదయం ఉండి కూడా ఆలోచించలేని బుద్ధిహీనుడిగా, కళ్ళు ఉండి కూడా వాస్తవాలను చూడలేని అంధుడిగా, చెవులుండి కూడా సత్య సందేశాన్ని వినలేని బధిరుడిగా రూపొందుతాడు. పర్యవసానంగా అతడు తినడం, త్రాగటం, జీవితంలోని సౌఖ్యాలను జుర్రుకోవడమే తన జీవిత లక్ష్యంగా భావిస్తాడు. మరణానంతరం అతని నివాసం నరకం అవుతుంది.

సయ్యద్ అబ్దుస్సలాం ఉమ్రీ



# వేసవి కాలం వచ్చేస్తోంది



అరుణోదయ కాంతుల్లో సూర్యుని అందం, పకపకలాడే పువ్వులు వెదజల్లే నిగనిగలు, ఘుమఘుమలు మనిషిని సదా ఉవ్విళ్ళూరించాయి. మనిషి పులకించాడు, ఆనందించాడు. కానీ ఆదే సూర్యుడు మధ్యాహ్నపు మండుటెండల్లో కణకణలాడితే మనిషి చిటపటలాడుతాడు. పువ్వుల తావున ఉండే ముళ్ళు కలుక్కుమంటే మనిషి కసుక్కు మంటాడు. కలిమి చూసి సంబర పడటం, లేమిని చూసి నుదురు ముడివడటం మనిషిలో గల బలహీనత. మనిషిలోని ఈ బలహీనతను తెలియపరుస్తూ ఖుర్ఆన్ ఇలా అంటుంది:

**“మానవుడు సహనం లేనివాడుగా సృజించ బడ్డాడు. ఏదైనా కాస్త ఆపద వస్తే చాలు, కంగారు పడిపోతాడు. సంపద ఒనగూడి నప్పుడు పిసినారితనం వహిస్తాడు”.**

(మఆరిజ్: 19-21)

ఈ సృష్టిబ్రహ్మాండంలో సృష్టకర్తకు సంబంధించిన సూచనలు అగణ్యం. చర్మ చక్షువులతో పాటు ఆత్మ చక్షువులు ఉండాలే గానీ ఈ లోకంలో కానవచ్చే కథలెన్నో, అడుగడుగునా పాఠాలు నేర్పే, గుణపాఠాలు గరిపే ఉదాంతాలెన్నో దర్శనమిస్తాయి. అవి మనల్ని సాఫల్యానికి చేర్చుతాయి. అటువంటి సృష్టి నిదర్శనాల్లోని ఓ నిదర్శనమే రుతువులు మారడం. నిన్నటి వరకు చలిని ఆస్వాధించిన మనం ఇంకొద్ది రోజుల్లో తీవ్ర ఎండల్ని చవిచూడ బోతున్నాము. చెమటల్లో తడిస్నానాలు చేయబోతున్నాము. మారే ప్రతి రుతువులో ఎన్నో లాభాలు దాగి ఉంటాయి. అశ్రద్ధ వహిస్తే ప్రమాదాలు సైతం ఎదురవుతాయి. కాబట్టి రుతువు ఏదైనా దేవుడు చెప్పినట్లు నడుచుకోవడంలోనే మనందరి శ్రేయం దాగుంది.

## రుతువులు ఎలా మారుతాయి?

రుతువులు మారేందుకు సైన్స్ చెప్పే కారణాలు ఏవైనా...దైవ ప్రవక్త (స) చెప్పిన కారణం తెలుసుకుందాం. ఆయన (స) ఇలా అన్నారు: “నరకం తన ప్రభువును వేడుకుంటూ ‘(నా ఉష్ణ తీవ్రత ఎక్కువై పోయి) నా భాగం ఒకటి మరో భాగాన్ని తినేస్తోంది. (నేనెలా ఈ తీవ్రతను తగ్గించు కొనేది?)’ అని అన్నది. అప్పుడు అల్లాహ్ నరకానికి రెండు సార్లు శ్వాస (ఊపిరి) పీల్చి వదిలే అనుమతి ఇచ్చాడు. ఒకసారి శీతాకాలంలో, మరొక సారి ఎండాకాలంలో. ఎండాకాలంలో అది వదిలే శ్వాస వల్లనే మీకు తీవ్ర ఉష్ణోగ్రత కలుగుతుంది. అలాగే శీతాకాలంలో అది పీల్చే శ్వాస వల్ల మీకు తీవ్రమైన చలి కలుగుతుంది”. (బుఖారీ)

ఈ హదీసు వెలుగులో కొందరు ధర్మవేత్తలు నరకం శీతాకాలంలో శ్వాస పీల్చే విషయం గురించి వ్యాఖ్యానిస్తూ, నరకంలో వేడి యాతనలే కాకుండా చలి యాతనలు కూడా ఉంటాయి అని అభిప్రాయపడ్డారు. వారి ఈ అభిప్రాయాన్ని బలపరిచే హదీసులు అనేకం ఉన్నాయి.

## రుతువులు ఆరు

12 నెలలు ఒక సంవత్సరం అయితే ఒక సంవత్సరానికి ఆరు రుతువులు. మూడు కాలములు.

1) వసంత రుతువు. 2) గ్రీష్మ రుతువు.
3) వర్ష రుతువు. 4) శరదృతువు.
5) హేమంత రుతువు. 6) శిశిర రుతువు.

కాలములు: వేసవి కాలము, వర్షాకాలము, శీతాకాలము. ప్రతి కాలంలోను నాలుగు మాసా లుంటాయి.

1) వేసవికాలము: చైత్రము, వైశాఖము, జ్యేష్ఠము, ఆషాఢము.

2) వర్షాకాలం: శ్రావణము, భాద్రపదము, ఆశ్వీయుజము, కార్తికము.

3) శీతాకాలము: మార్గ శిరము, పుష్యము, మాఘము, ఫాల్గుణము.

చెట్లు చిగిర్చి పూవులు పూసేది వసంత రుతువు. ఎండలు మెండుగా ఉండేది గ్రీష్మ రుతువు. వర్షము విశేషంగా కురిసేది వర్ష రుతువు. మంచి వెన్నెల కాసేది శరదృతువు. చలి ఎక్కువగా ఉండి మంచు కురుసేది హేమంత రుతువు. చెట్ల నుండి ఆకులు రాలేది శిశిర రుతువు. ఇది మన భారత దేశానికి సంబంధించిన సమాచారం. అక్కడి ప్రజలకు ప్రసాదితమై ఉన్న దైవానుగ్రహం.

అయితే కువైట్‌లో అటువంటి రుతువులు లేవనే చెప్పాలి. వీస్తే వడగాలులు వీస్తాయి లేదంటే చలి పవనాలు. ఒక వైపు భరించరాని ఎండైతే మరోవైపు ఎముకలు తినేసే ఎడారి పులి-చలి. కాబట్టి ఆరోగ్యానికి సంబంధించిన సమాచారాన్ని తెలుసు కుందాం!

## వేడి వల్ల కలిగే నష్టాలు:

1) సూర్యుని తాపం వల్ల, దాని తీవ్ర కిరణాల ప్రభావం మానవ చర్మం మీద అధికంగా కనబడు తుంది. ఎండాకాలంలో మనిషి జబ్బు బారిన పడటానికి అధికశాతం కారణం అల్ట్రా వాయిలెట్ కిరణాలే.

2) వేసవిలో సాధారణంగా చెమటలు



ఐట్ట, తలదాచుకునేందుకు కాసింత నీడ లెకుండా, ఖాళీ కడుపులు పట్టుకుని తిరుగుతూ, రాత్రి సమయంలో ఏ దుప్పటీ లేకుండా భూమియే పరుపుగా, ఆకాశమే కప్పుగా చేసుకుని పడుకునే దీన నిరుపేదలు ఇటువంటి జబ్బులకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఎండ తీవ్రతతో మరణించారు అని మనం వినే వార్తలు ఈ బీద జనాలకు సంబంధించినవే.

అల్‌హమ్దులిల్లాహ్, నేడు మనం అటువంటి గడ్డు స్థితిలో లేము. ఎండాకాలంలో ఏసీలు, శీతాకాలంలో హీటర్లు, ఆయా కాలాను గుణంగా దుస్తులు, మెత్తటి పరుపులున్నాయి మనకు. ఇవేమీ లేకుండా, ఒక బాటిల్ చల్లీళ్ళ కోసం కొన్ని మైళ్ళు నడిచి వెళ్ళే మన తోటి సోదరుల గురించి ఆలోచించాలి. అప్పుడుగాని మనకు ఈ అనుగ్రహాల విలువ బోధపడదు. మరి ఇన్ని సౌకర్యాలు ప్రసాదించిన ఆ పరమ ప్రభువు ఆదేశానుగుణంగా నడుచుకోవాల్నా? వద్దా?? మనసుకు నచ్చింది చేస్తూ, మనకు ఇష్టమైన విధంగా జీవిస్తూ మరణిస్తే సమాధి మన పాలిట ఏమవుతుందో ఆలోచించాలి మరి! ప్రవక్త (స) ఇలా సెలవిచ్చారు: **"సమాధి- అది స్వర్గ వనాలలోని ఒక వనం లేదా నరక కూపాల్లోని ఓ కూపం".**

ఖుర్‌ఆన్‌లో ఇలా ఉంది: **"అల్లాహ్ తాను సృష్టించిన వస్తువులలో కొన్నింటిని నీడ కొరకు నియమించాడు మరియు పర్వతాలలో మీకు రక్షణా స్థలాలను ఏర్పరచాడు. మరియు మీరు మిమ్మల్ని వేడి నుండి కాపాడుకోవటానికి వస్త్రాలను మరియు యుద్ధం నుండి కాపాడుకోవడానికి కవచాలను ఇచ్చాడు. మీరు ఆయనకు విధేయులై ఉండాలని, ఈ విధంగా ఆయన మీపై తన అనుగ్రహాలను పూర్తి చేశాడు".**

(నహల్: 81)

కారడం జరుగుతుంది. శరీరం చల్లబడుతుంది. శరీరములోని ఉప్పు పదార్థాలు (elecrolylets) కాస్త ఎక్కువ మోతాదులోనే వెలువడతాయి. తత్ఫలితంగా శరీరంలో ఉప్పు శాతం తగ్గి అనేక జబ్బులకు దారి తీస్తుంది. కొన్ని సందర్భాల్లో అయితే శరీరపు ఉష్ణోగ్రత అధికమై "heomostasis" వ్యవస్థ అన్‌బ్యాలెన్స్ అవుతుంది. ఫలితం తరచు మనిషికి తరచూ జ్వరం వస్తూ ఉంటుంది. తగు సమయంలో సరైన వైద్యం చేయకపోతే పరిస్థితి విషమించే ప్రమాదం కూడా ఉంటుంది.

3) ఎండ తీవ్రత వల్ల శరీరపు బైట చర్మం మీద "heat cams" కూడా పడతాయి. ఈ జబ్బు అధికశాతం 16 నుండి 40 సం వయసు గలవారికి ఉంటుంది. ఈ జబ్బు కారణంగా శరీరంలోని కీళ్ళ పట్టు సడలుతుంది. కూర్చోవడం, లేవడం కాస్త ఇబ్బందిగా మారుతుంది.

ఇవి ఇటువంటి ఇతర జబ్బులకు గురయ్యేవారు అధికశాతం ఫ్యాక్టరీలలో, రోడ్లమీద మండుటెండల్లో పనిచేసేవారై ఉంటారన్నది గమనార్హం. అలాగే వేసవి కాలంలో తినడానికి కూడు, వేసుకునేందుకు

## ఆరోగ్య చిట్కాలు

**1)ఖర్బూజాయ:** ఈ ఫలం ఎంతో ఉపయోగ దాయకమైనది. ఇది ఎండ తీవ్రతను తన ప్రత్యేక పంథాలో ఎదుర్కొని మనల్ని చలాకీగా ఉంచుతుంది. ఇందులో అత్యుత్తమైన యాంటీ ఆక్సిడెంట్ ఉంటుంది.

**2)వ్యాయామం:** వ్యాయామానికి వయసు పరిమితంలేదు. ఎప్పుడైనా ప్రారంభించవచ్చు. దీని వల్ల అంగ సౌష్టంతోపాటు అందమైన శరీరాకృతిని పొందగలము. అలాగే ఇది మనిషిలో హుషారుని నింపుతుంది. మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ఆహ్లాదాన్ని, ఆనందాన్నిస్తుంది.

**3)అలసట:** వేసవిలో మనలో అలసటకు గల కారణాలను స్వయంగా మనమే అన్వేషించి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. అధికశాతం పళ్ళ రసాలు సేవిస్తూ ఉండాలి. మజ్జిగ, నీళ్ళు బాగా త్రాగాలి.

**4) దంతాలు** శుభ్రంగా ఉండేటట్లు చుసుకోవాలి. పాన్ పరాగ్, సిగరెట్ వంటి దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలి. రాత్రి వేళలో పడుకునే ముందు బ్రష్‌తో పళ్ళు శుభ్రపర్చుకోవాలి. కొవ్వు పదార్థాలను వీలైనంతగా తగ్గించాలి.

**5) కొబ్బరి బోండాం:** ఇది ఎంతో ప్రయోజనాకారి. దీని జలం మధురంగా ఉండి జీర్ణ వ్యవస్థకు సహరిస్తుంది.

**6) లావెక్కడం:** లావెక్కడం అంటే కోరి రోగాల్ని కొనుక్కున్నట్లే. బరువు పెరగడం తన చోట జబ్బు కాకపోయినా, లావెక్కడం వల్ల హై బ్లడ్‌ప్రెషర్, హార్ట్ అటాక్ వంటి ప్రమాదకర రోగాలకు దారి తీసే అవకాశం మాత్రం పుష్కలంగా ఉంది.

**7) వేసవిలో** మోతాదుకు మించి గ్లూకోస్ సేవించినా హానికరం అని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. అవును, ఔషదం కూడా మోతాదు మించితే విషం అవుతుంది మరి!

# ఓ భార్యగా నేను

- ఉమ్మె హసన్

## అనారోగ్యం - అలసట

నేను వారి దుఃఖాన్ని , కష్టభారాన్ని ఓదార్పునిచ్చే కథలు చెప్పి తగ్గిస్తాను.

మీరు లేనిది ఈ ఇల్లు స్మశానమే అని చెబుతూ ఉంటాను. ఇలాంటివే మరి కొన్ని ఊరటనిచ్చే మాటలు చెబుతాను.

నేను పిల్లలను వారి నుండి దూరంగా వుంచడానికి ప్రయత్నిస్తాను. వారి ముఖ్య కార్యాల్లో పిల్లలు ఆటంకం కాకూడదన్నదే నా ప్రయత్నం.

నేను వారిని అభయమిస్తూ - నవ్వుతూ పలకరిస్తాను. వారు త్వరగా కోలుకోవాలని అల్లాహ్‌తో దుఆ చేస్తాను.

నేను వారి మంచి పనులను గుర్తుచేస్తాను. అలాగే వారి మంచి గుణాల పట్ల నా ఇష్టాన్ని వ్యక్త పరుస్తాను. అదే విధంగా కొన్ని సంతోష ఘడియల్ని గుర్తు చేస్తాను.

## నిద్ర

నేను వారి బెడ్‌ని సర్దుతాను, బెడ్‌పై సువాసన చల్లుతాను.

పిల్లలను రాత్రి మొదటి ఘడియల్లోనే నిద్రపుచ్చేస్తాను.

నేను పడుకోక ముందు "ఆయతుల్ కుర్సీ" చదవమనీ, నన్ను చదివించమని వారికి రిక్వెస్ట్ చేసాను.

నేను వారి కోసం అందమైన దుస్తులు ధరిస్తాను.

నేను వారిని గిలిగింతలు పెట్టడం, వారితో గిల్లికజ్జాలాడటం, నవ్వడం, నవ్వించడం, కవ్వించడం వంటివి చేస్తాను.

నేను మంచి గుణపాఠం గల కథలు వారికి చెబుతాను. వారిని చెప్పమని కోరుతాను.

## ప్రయాణం

వారి దుస్తుల్ని బ్యాగ్‌లో సర్దుతాను. సువాసన(సెంట్) అత్తరు లాంటివి పెడతాను.

వారి జేబులో చిన్న డైరీని, ఖుర్‌ఆన్ చిన్న గ్రంథాన్ని పెడతాను.

వచ్చేటప్పుడు ఎక్కువ వస్తువులు తీసుకురమ్మని ఒత్తిడి చేయను.

ప్రేమ లేఖల్ని వారికి తెలియకుండానే వారి దుస్తుల్లో దాచేస్తాను.

నేను వారిని నవ్వుతూ సాగనంపుతాను. వెళ్ళక ముందు ముఖ్యమైన వస్తువులని మరోసారి గుర్తు చేస్తాను. వారి ప్రయాణం తరువాత ఇంటని, పిల్లల్ని,గౌరవ మర్యాదల్ని పరువు ప్రతిష్ఠల్ని కాపాడుతాను.

ప్రయాణం ఎక్కువ దూరమైతే నేను వారి కోసం ఏదైనా వండి ప్యాక్ చేస్తాను.

# ఓ భర్తగా నేను

- అబుల్ హసన్

## అలంకరణ

ఆమెకు ఇష్టమైన రంగు గల దుస్తులనే కొంటాను. ఇది ఆమెకు మహా ఇష్టం.

నేను ఆమెతో మాట్లాడేటప్పుడు గానీ, ఆమెను పిలిచేటప్పుడు గాని ఓ యజమాని తన సేవకుడితో ప్రవర్తించినట్లుగానీ, ఓ మేనేజర్ తోటి కార్మికులకి ఆదేశాలు జారి చేసేటట్లుగాని, నేను ఆమెతో ప్రవర్తించను. అవసరమనిపిస్తే ఆమెతో నా పర్సనల్ విషయాలూ చర్చించి సరైనా సలహా తీసుకుంటాను.

నేను ఆమెను పొగడ్తూ కొన్ని గేయాలు పాడుతాను. అప్పుడప్పుడు ఆమె అందాన్ని వర్ణిస్తూ కవితలు కుడా రాస్తాను. కొందరి కవుల కావ్యాలను ఆమెను ఉద్దేశించి కాస్త మార్పులు చేర్పులు చేసి వినిపిస్తాను.

ఆమె నా కోసం ముస్తాబయినప్పుడు మెచ్చుకుమటాను. అచ్చం అప్సరసలా ఉండావని, నీ ముందు మచ్చ వున్న ఆ చంద్రుడు కూడా అందవిహీనుడే అని కాస్త అతిగానే వర్ణిస్తాను.

## వంట

ఆమె నా కోసమని చేసిన ప్రతి వంటని పొగుడుతాను. ఈ వంట నాకు చాలా ఇష్టమని, ఈ వంట కోసమే ఎన్నాళ్ళ నుంచో ఎదురు చూస్తున్నట్లుగా నమ్మించడానికి ప్రయత్నిస్తాను.

సదా ఆమెతో కలిసి భోజనం చేసేందుకు ట్రై చేస్తాను.

నేను ఆమెకు చేదోడు వాదోడుగా వుంటాను. ముఖ్యంగా ఏదైనా విందు వుంటే.

ఆమె అతిధుల కోసం చేసిన వంటని నేను మెచ్చుకోవడంతో పాటు అతిథుల మెచ్చుకోలును కాస్త పెంచి తెలియపరుస్తాను.



షేఖ్ బిలాల్

# ఫైలకా ద్వీపం

కువైట్ దేశానికి చుట్టుప్రక్కల 9 ద్వీపాలు ఉందాయి. అందులో ఫైలకా ద్వీపం ఒకటి. కేవలం ఈ ద్వీపంలోనే మనుషులు నివశిస్తున్నారు. రాస్ సాల్మియా నుండి ఫైలకాకు షిఫ్‌లో మాత్రమే పోగలం. సాల్మియా నుండి 1గంట 30నిమిషాలు పడుతుంది. గాలి ఎక్కువగా ఉంటే 2గంటలు కూడా పట్టవచ్చు. ఫైలకాలో కొన్ని వీధులకు మాత్రమే కరెంటు, టెలిఫోన్ వసతి ఉంది. తక్కిన చోట్ల కరెంటు, టెలిఫోన్ వసతి లేదు. కువైట్ దేశ వాసులు అక్కడికి వెళ్ళినప్పుడు జనరేటర్లు వాడుకుంటారు. మిగతా సమయంలో మాత్రం కిరోసిన్ దీపాలు వాడుతారు. చీకటి పడగానే వారి వారి నివాసాలలోకి వెళ్ళిపోతారు. అక్కద చిన్న చిన్న అంగళ్ళు కూడా ఉన్నాయి. ప్రతి వస్తువూ కువైట్ సిటీ నుండి వెళ్ళవలసిందే.

అక్కద ముఖ్యంగా చూదవలసిన ప్రదేశం: ఒక " జూ " ఉంది. అందులో కొన్ని రకాల పక్షులు, జంతువులు, రకరకాల బాతులు ఉందాయి. ఒక పోలీస్ స్టేషన్, అగ్నిమాపకదళం, మునిసిపాలిటి ఆఫీస్, పెట్రోల్ స్టేషన్, షిఫ్ కంట్రోల్ ఆఫీస్, పెద్ద మిలట్రీ క్యాంప్, ఒక పెద్ద కాంపౌండ్‌లో సుమారు 100 అతిథి గృహాలు, పంట పొలాలు ఉన్నాయి. చేపలు పట్టేందుకు ప్రత్యేకమైన ఏరియా కూడా ఉంది. అక్కద తెలుగువారు సుమారు 50 మంది, మద్రాసీలు 30 మంది, బంగ్లాదేశ్ వారు 40 మంది, మళయాలం వారు 40 మంది, తమిల్ వారు 20 మంది, సూడాన్ వారు ఇద్దరు, పాకిస్తాన్ వారు ఆరుగురు అక్కద నివశిస్తున్నారు.

అక్కడి ఓ అధికారి, ఫైలకా ద్వీపం గురించి చెబుతూ 'దివ్యఖుర్‌ఆన్ 18:65 వాక్యంలో "అక్కద వారు మా దాసులలోని ఒక దాసుని కనుగొన్నారు; మేము అతనికి మా కారుణ్యాన్ని ప్రసాదించాము. మా తరుపునుండి ఒక ప్రత్యేక జ్ఞానాన్ని ప్రసాదించాము". అని చెప్పబడిన సయ్యిదినా ఖిజర్ (జ్ఞాని) ఈ ద్వీపానికి వచ్చారని ఆయనగారి పాదాల గుర్తులు మాకు చూపించారు. అక్కడికి ప్రజలు వెళ్ళి ప్రత్యేకంగా ఆ గుర్తులకు ముద్దులు పెట్టడం దాని చుట్టూ తిరగడం చేస్తుంటే కువైట్ ప్రభుత్వం ఆ దురాచారాన్ని అరికట్టింది. ఆ గుర్తులు మాత్రం అలాగే ఉంచింది' అని అన్నాడు.

అక్కడి తెలుగు ప్రజల్ని కలుసుకోవాలన్న ఉద్దేశంతో బయలుదేరిన ఐ.పి.సి బృందం వారి యోగక్షేమాలను విచారించి రాత్రి 9 గంటలకు జరగబోయే వీడియో ప్రోగ్రాముకై వారికి ఆహ్వానించింది. ఆనక రాత్రి 9 గంటలకు వీడియో ప్రోగ్రాం "ద మెసేజ్" ను వారికి చూపిస్తూ ఇస్లాం చరిత్రను, ఘనతను వారికి వినధపర్చడం జరిగింది. ఇస్లాం పట్ల ఉన్న అపార్థాలను వారి హృదయాల నుండి దూరం చేయడమైనది.

మరుసటి రోజు ఉదయం వారి మధ్య ఆటల పోటీలు నిర్వహించింది.

(1) సైకిల్ పందెం
(2) కర్ర లాగుడు
(3) దాగుడు మూతలు
(4) కబడ్డి

విజేతలకు వెంటనే కానుకలు ప్రధానం చేయడమైనది. తర్వాత షేఖ్ బిలాల్ గారు దివ్యఖుర్‌ఆన్ పారాయణం చేసి అర్థాన్ని వినిపించారు. భగవద్గీత మరియు బైబిల్‌లో దేవుని ఏకత్వం గురించి వారికి గుర్తుచేశారు. షేఖ్ నజీబుద్దీన్ గారు IPC పరిచయంతో పాటు ఇస్లాం గురించి కూడా క్లుప్తంగా తెలియజేశారు.

వారిలోని దేరంగుల రామాంజనేయులు అనే వ్యక్తి తన అభిప్రాయాన్ని వ్యక్త పరుస్తూ- "ఇంత వరకూ ఇలా మా దగ్గరికి వచ్చి మా గురించి విచారించి, మమ్మల్ని ఒక చోట జమచేసి ఆటలు ఆడించి గెలిచిన వారికే కాకుండా హాజరైన వారందరికీ ఆకర్షణీయమైన కానుకలు ఇవ్వడం ఎవ్వరూ చెయ్యలేదు. మేము ఒక ద్వీపంలో ఉన్నాము. మాకు బయటి ప్రపంచంతో సంభంధాలు చాలా తక్కువ. మేము కువైట్‌కు వచ్చి పోవడానికి టికెట్ 3 దినార్లు, ఖర్చుకు 2 దినార్లు మొత్తం 5 దినార్లు కావాలి. అందుకని రెండు నెలలకొకసారి లేక మూడు నెలల కొకసారి వచ్చి జీతాన్ని ఇంటికి పంపుకొని, పరిచయస్థులతో కలిసి పలుకరించుకొని రాత్రికి తిరిగి ద్వీపానికి చేరుకుంటాము. అలాంటి మమ్మల్ని వెతుక్కుంటూ వచ్చి మాకు ఆనందాన్ని పంచిన IPC బృంధానికి ఋణపడి ఉందాము" అని భావోద్రేకంతో తెలిపాడు. అలాగే గంగాధర్ గారు, సావిడి వెంకటేష్ గారు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. అలా IPC యాత్ర సుఖాంతంగా ముగిసింది అల్‌హమ్దు లిల్లాహ్.















(హిజ్రీ శకం-9)

సంక్షిప్తీకరణ
సయ్యిద్ అబ్దుస్సలాం ఉమ్రీ

# హునైన్ సంగ్రామం



అల్లాహ్ ఈ విధంగా సెలవిచ్చాడు: "హునైన్ దినాన్ని కాస్త గుర్తుకు తెచ్చుకోండి. అప్పుడు మీరు తమ ఆధిక్యతపై ఎంతో గర్వపడ్డారు. కాని అది మీకు ఉపకరించలేకపోయింది. సువిశాలమైన భూమి ఆరోజు కుంచించుకుపోయిందా అన్నట్టు సంభవించింది. మీరు వెన్ను చూపి పలాయనమవసాగారు. అయితే అల్లాహ్ తన సందేశహరునిపై, విశ్వాసులపై తన తరఫున మనోనిబ్బరాన్ని, ప్రశాంతతను అవతరింపజేశాడు. మరో వైపు మీకు కన్పించని (దైవ దూతల) సైన్యాన్ని కూడా దించి సత్య తిరస్కారుల్ని శిక్షించాడు. సత్యాన్ని తిరస్కరించేవారికి తగిన శాస్తి ఇదే". (తౌబా: 25,26)

ఆ తర్వాత దైవ ప్రవక్త (స) ముస్లింలను బిగ్గరగా పిలుస్తూ ఇలా అన్నారు: "ఓ ప్రజలారా! నావద్దకు రండి. నేను దైవ సందేశహరుణ్ణి, నేను అబ్దుల్లాహ్ కుమారుడు ముహమ్మద్‌ని, నావైపునకు రండి. ప్రవక్త (స) గారి చుట్టూ ముహాజిర్లు, ఆయనగారి కుటుంబ సభ్యుల్లో కొందరు తప్ప ఎవ్వరూ నిలువలేకపోయారు. ఆ తర్వాత ప్రవక్త (స) అల్లాహ్‌తో దుఆ చేశారు. మళ్ళీ తన అనుచరుల్ని పిలుపునిచ్చారు. ఒక్కొక్కరు చొప్పున అందరూ ప్రవక్త (స) వద్దకు చేరుకున్నారు. ముస్లింలు ఇప్పుడు స్థిరంగా నిలబడి ధైర్యంగా శత్రువుల్ని చీల్చి చెండాడటం మొదలెట్టారు. ప్రవక్త (స) ఓ పిడికెడు మన్ను తీసుకుని 'శత్రువుల ముఖాలు మారిపోవుగాక!' అని వారి వైపు విసిరేసారు. కాసేపటికే శత్రు సైన్యం ఘోర పరాజయం చవిచూసింది. ఆయుధాలు, ధనం, గొర్రెలు ఇలా విజయ ప్రాప్తి ముస్లింల సొంతం అయింది. ప్రవక్త (స) ఈ విజయప్రాప్తిని పంచడానికి పూనుకున్నారు. ఈ విజయప్రాప్తిలోని అధిక భాగాన్ని మక్కా తెగ నాయకులు, ప్రముఖుల కోసం కేటాయించారు. అలా మంచిని ఉద్దేశించే చేశారు. కొత్తగా ఇస్లాం స్వీకరించి వీరు ధర్మంపై నిలకడ కలిగి ఉండాలని కాస్త ఉదారంగా ప్రవర్తించి వారికి కొంచెం ఎక్కువే ఇచ్చారు. ఇందులో అన్సార్లకు ఏమీ దక్కలేదు. విజయప్రాప్తి పంచడంలో దైవప్రవక్త (స) తమ జాతివారి పట్ల వివక్ష చూపారని అన్సారులు బాధపడ్డారు. అది తెలుసుకున్న దైవప్రవక్త (స) వారందరిని సమావేశపరచి ఇలా చెప్పారు: "విజయప్రాప్తి విషయంలో మీరు నా గురించి గుసగుసలాడుతున్నారని విన్నాను. (ఒకసారి మీ గతం గురించి ఆలోచించండి) నేను మీ దగ్గరికి రాక ముందు మీరు మార్గ విహీనులుగా ఉండేవారు. నా ద్వారా అల్లాహ్ మీకు సన్మార్గం చూపించాడు. మీరు నిరుపేదలుగా ఉన్నప్పుడు అల్లాహ్ నా ద్వారా మీకు సిరిసంపదలు ప్రసాదించాడు. మీరు అంతః కలహాలలో మునిగి ఉన్నప్పుడు నా ద్వారా అల్లాహ్ మీలో ప్రేమాభిమానాలు కలిగించాడు. (ఇవన్నీ వాస్తవాలు కావా?) అంటూ అడిగారు (వారి కళ్ళలోకి సూటిగా చూస్తూ). 'వాస్తవమే దైవప్రవక్తా! అల్లాహ్ మరియు ప్రవక్త మాకెంతో మేలు చేశారు. వారి దయాదాక్షిణ్యాలు మాపై అనేకం ఉన్నాయి. మాకు ఈ విజయప్రాప్తి కన్నా అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తే మిన్న' అంటూ అన్సార్లంతా ఏకధాటిగా కన్నీరు కార్చారు. తరువాత ఇలా అన్నారు: 'మేమంతా ప్రవక్త (స) గారి పట్ల ప్రతి విషయంలోనూ ప్రసన్నులయ్యాము.

అబూ తఫ్హీమ్
mujq8@yahoo.co.in

# యూద తత్వం



**యూద తత్వం** అంటే...? అదొక స్వభావం. ప్రపంచంలో ఎన్నో తత్వాలు వచ్చాయి. కొన్ని ప్రజల శ్రేయస్సుకు, మరొకొన్ని ప్రజల వినాశనానికి కారణమయ్యాయి. మరీ యూద తత్వం ఏమిటంటారా?

యూద తత్వం గల వారికి ప్రపంచంలో ఎప్పుడూ, ఎక్కడా స్థిరమైన ఆశ్రయం లభించలేదు. వంచనాశిల్పి నిష్ణాతులుగా అపఖ్యాతి మూటగట్టుకున్న యూదులు తాము స్వయంగా ధరణిపై ప్రశాంతంగా బ్రతకలేదు, ఇతరుల్ని నిశ్చింతంగా బ్రతకనివ్వలేదు. ఈ తత్వ కారణంగా నిత్యం ఛీత్కారానికి గురై ప్రపంచంలో నిలువ నీడలేక చెట్టుకొకరు, పుట్టకొకరు చెల్లాచెదురై తచ్చాడుతూ చివరకు పాలస్తీనియన్ల వద్ద వెళ్ళి **"కాస్త మీ పాదాల చెంత కొంచెం చోటు ఇస్తే, జీవితాంతం మీకు ఋణ పడిఉంటాం"** అన్నారు. పాలస్తీనియన్లు **"పోనిలే పాపం గ్రంథ ప్రజలే కదా! మేమంతా భాయి భాయే కదా!!"** అని వారికి ఆశ్రయమిచ్చారు. కొన్ని రోజుల్లోనే తమ నిజ స్వరూపం (యూదతత్వం) అంటే ఏమిటో పాలస్తీనియన్లకు తెలియపర్చారు. హిట్లర్ వీరిని ఎందుకు తరిమాడో అప్పుడర్థమయ్యింది అమాయక పాలస్తీనియన్లకు. నాడు వారికి సహకరించినందుకు పర్యవసానం నేడు మనం చూస్తూనే వున్నాం.

ఆశ్రయమిచ్చినవారినే వెన్ను పొడవటం ఘోర పాపం అంటూ అందరు చెబితే, కాదు ఇది పాపం కాదు, ఇది తమ సమయస్ఫూర్తి, తెలివి, నైపుణ్యానికి నిలువెల్ల నిదర్శనం అంటూ యూదతత్వం చెబుతుంది.

ఈ స్వభావం ఒక జాతిలోనే కాదు,, సాధారణమైయిన మనుషుల్లో కూడా ఉంటుంది. ప్రతి నలుగురిలో ఒక్కడు ఈ స్వభావం కలిగిన వాడుంటాడు అని మానసిక నిపుణులు అంటున్నారు. మనందరికి ఆదర్శం ముహమ్మద్ ప్రవక్త(స). ఒక ముస్లింకు ఈ స్వభావం శోభించదు. ఈ స్వభావం విశ్వాసానికే గొడ్డలిపెట్టు.

ఒక చిన్న ఉదాహరణ: రషీద్ ఒక అనాథ బాలుడు. బషార్ సాబ్ గేరెజ్‌లో చేరాడు. బషార్ సాబ్ అనాథ కదా అని వాడిని కార్మికుడిగా కాకుండా తన సొంత కొడుకుగా చూసు కున్నాడు. రషీద్ కొంచెం పని నేర్చుకున్నాడు. ఇంకో దుకాణం తెరుచుకున్నాడు. ప్రజలకు బషార్ సాబ్ సరయిన మెకానిక్ కాదని, మరమ్మత్తు చేయడం అతనికి రాదని, అతని కన్నా నేను బాగా మరమ్మత్తు చేస్తానని గొప్పలు చెప్పుకోనారంభించాడు. అభివృద్ధి చెందడం మాట అలా ఉంచితే, ఈ విధంగా ముందుకు సాగడాన్నే "యూదతత్వం" అంటారు. అన్నం పెట్టిన, విద్య నేర్పిన గురువునే మోసం చేసిన రషీద్ లాంటి వారు అక్కడక్కడా మనకు కనిపిస్తారు.

"యూదతత్వం" -ఈ స్వభావం గల వారి కొన్ని బలహీనతలు గమనించండి.

1. నేను, నాది.. అనేది వీరి స్వభావం. మనము మనందరిది అనేది వీరికి అసలు పడదు.
2. డబ్బు..వీరికున్న జబ్బు. వీరి దృష్టిలో పైసాలోనే పరమాత్మ. ధర్మంకన్నా ధనం గొప్పది. శవాల మీద చిల్లర ఏరుకునే రకం.
3. ఒట్టి పిసినిగొట్టులు. దానం అంటే గిట్టదు. నష్టమన్నా భయం, కష్టమన్నా భయం.
4. వడ్డీ, లంచం, టోపి వేయటం వీరి ప్రవృత్తి.
5. కడుపు నిండా భుజించి కూడా ఏడుపు ముఖాలు పెట్టుకుని ఉంటారు.
6. మాటలకారి. కోపం అస్సలు ప్రదర్శించరు. కుట్రలన్నీ వెనకే చేస్తారు. తెనె పూసిన కత్తులు. జిత్తులమారి నక్కలు.
7. ఇతరులు దెబ్బలాడుకుంటూ ఉంటే సంతోషిస్తారు. తెరచాటుగా ఉంటూ ఘర్షణలు జరిపిస్తారు. ఇతరులు ఐకమత్యంగా లేకుంటేనే వీరు సురక్షితం అని వీరి విశ్వాసం.
8. అల్లకల్లోలాలు సృష్టించడం, శాంతి, సామరస్యం, ఐకమత్యాన్ని రూపుమాపడం వీరి జీవిత ధ్యేయం.

ఈ స్వభావం మనలో ఏ శాతంలోనైనా ఉంటే మన స్వభావాన్ని మార్చుకోవాలి. ఈ స్వభావం ఉన్న చోట ఏ మంచి పని కొనసాగదు.

ప్రవక్త ముహమ్మద్(స) వారి కొన్ని బోధనలు మనం పాటిస్తే ఈ స్వభావాన్ని తొలగించగలం.

1. పిసినారితనం మరియు అత్యాశ నుండి దూరంగా ఉండండి. మీకన్నా పూర్వం వారు దీని వల్లే నాశనమయ్యారు.
2. పేరాశ, పిసినారితనం మరియు విశ్వాసం ఒకే మనసులో ఇమడవు.
3. మనిషిలోని ఈ గుణాలు మంచివి కావు: ఏడుపు ముఖం, పిసినారితనం, అత్యాశ.
4. దానశీలుడు దేవుడికి దగ్గరగా వుంటాడు, స్వర్గానికి దగ్గరగా ఉంటాడు. నరకానికి దూరంగా ఉంటాడు. పిసినారి అల్లాహ్‌తో దూరంగా ఉంటాడు, ప్రజలతో దూరంగా ఉంటాడు. స్వర్గానికి దూరంగా ఉంటాడు. (నరకానికి దగ్గరగా ఉంటాడు). నిస్సందేహంగా నిరక్షరాసి అయి ప్రార్థనలు సలిపే దానశీలుడు, పిసినారి అయి ప్రార్థనలు చేసే పండితుడి కన్నా అల్లాహ్ దగ్గర ఎక్కువ ప్రసన్నతను సంపాదించు కుంటాడు.
5. మోసగాడు, పిసినారి, గర్విష్ఠి, దానగ్రహీత మనసునొప్పించే వ్యక్తి స్వర్గంలో ఎన్నడూ ప్రవేశించదు.

అబ్దుల్లాహ్ అడియార్



# మహా ముందే

**అనూహ్యం - కాని నిజం!**

ఎక్కడో అరేబియా దేశంలో మహాప్రవక్త ప్రబోధం చేస్తున్నారని, వారి రాకను గురించి వైదిక మతంలోని వేదాలు ముందుగానే చెప్పి ఉన్నాయని- తలపండిన ఒక పండితుడు అనగా, అది విని ఆ విషయం గురించి- వివరాలు తెలుసకోవాలన్న ఆతృత నాలో కలిగింది.

ఆ విషయాల గురించి వెతకటం ప్రారంభించిన తరువాత ఆయన చెప్పినదాంట్లో నిజం ఉంది- అన్నది తెలుసకుని నేనే ఆశ్చర్యపోయాను.

వ్యాస మహర్షిచే వ్రాయబడినవి అని చెప్పబడుతున్న పద్దెనిమిది పురాణాల్లో ఒకటైన భవిష్యత్ పురాణంలోని ఒకటో సూత్రాన్ని ఈ క్రింద యథాతథంగా పొందుపరిచాను.

> ఏతస్ మిన్నన్తరే మ్లేచ్ఛ ఆచార్యేణ సమన్వితః
> మహామద ఇతిఖ్యాతః శిష్య శాఖా సమన్వితః
> నృపశ్చైవ మహాదేవం మరుస్థల నివాసినమ్...
>
> (భవిష్య పురాణం- పర్వం: 3: ఖండం:3: అధ్యాయం:3:శ్లోకం:5-8)

ఒక మ్లేచ్ఛుడు, పరదేశస్థుడయిన ఒక ప్రబోధకుడు తన శిష్యులతోపాటు వస్తాడు. ఆయన పేరు మహమద్. ఆయన ఎడారి ప్రదేశానికి చెందిన వారయివుంటారు.

మహామద = ముహమ్మద్

అతి స్పష్టంగా, సూటిగా పేరూ, రాబోయే వ్యక్తి నివాసమూ చెప్పబడినది అంటే, అది విస్మయాల్లో కెల్లా అతి పెద్ద విస్మయం!

ఆ ప్రబోధకుని జాతి, ఆయన గుణగణాదుల గూర్చి, అదే పురాణం చెపుతున్నది.

> లింగచ్ఛేది శిఖాహీనః శ్మశ్రుధారిన దూషకః
> ఉచ్ఛలాపీ సర్వభక్షీ భవిష్యతి జనోమమ
> ..............................
> ముసలైనైవ సంస్కారః.......
>
> (ఖండం: 3 అధ్యాయం3: శ్లోకం: 25-27)

ఆయన 'లింగచ్ఛేది' - అనేది సున్నతి చేయించుకున్న వారయి వుంటారు. తలపైన ముడివుండదు, గడ్డం పెంచుకుని వుంటారు. మాంసాహారి అయి వుంటారు. బిగ్గరగా, గొంతెత్తి మాట్లాడుతారు. 'ముసలై' అని పరిచయం చేయబడుతారు అని ఆ పురాణం చెబుతూవుంది.

మరోసారి మళ్ళీ చదివి చూస్తే అతిముఖ్యమైన విషయం ఒకటి బోధపడుతుంది.

లింగచ్ఛేది -సున్నతి- అన్నది హిందూ మతంలో లేదు. తల మీద ముడి అన్నది హిందూ మతంలో తప్పకుండా వుండాలి. కాని 'శిఖాహీనః' శిరోముండనము చేయించుకున్న వాడు అన్నది స్పష్టంగా చెప్పబడింది.

వీటన్నిటికంటే ఆశ్చర్యమైన మాట 'ముసలై' అన్నది. ముస్లిమ్, ముసల్మాన్ అనువారికి 'ముసలై' అన్న పదం ఆపాదించి చూడండి.

ఇవ్వే కాదు... మహాప్రవక్త జీవితం గురించి కూడా చెప్పి ఉన్న మాటలు- ఆయన ఎలా ఉండేవారు- అచ్చు అదే విధంగా వర్ణించబడింది.

> ఇదం జనా ఉపశ్రుత నరాశం సస్తవిష్యతే
> షష్టిం సహస్రానవతిం చ కౌరమ్ ఆ
> రుశమేషు దద్మహే
> ఉష్ట్రాయస్య ప్రవాహిణో వదూమన్తో ద్విర్దశ
> వర్ష్మా రథస్యని జిహీడతే దివ
> ఈషమాణా ఉప స్పృశః
> ఏష ఇషాయ మా మహే శతం నిష్కాన్ దశ స్రజః
> త్రీణి శతాన్య ర్వతాం సహస్రా దశ గోనామ్
>
> (అథర్వణ వేదం- 20 వ కాండం, 127వ సూక్త, 1-3 వ మంత్రం)





# ప్రవక్త(స) రాకను గూర్చి వివరించిన వేదవేదాంగాలు

ఓ భక్తులారా! ఈ ప్రబోధకుని మాటలు వినండి....
ప్రశంసనీయుడూ, ప్రశంసింపబడినవాడూ అయిన ఆ మహర్షి 60090 మంది మనుషుల మధ్య జననమెందుతాడు."

(ముహమ్మద్ అంటేనే ప్రశంసనీయులు, ప్రశంసింప తగిన లక్షణములు గల వ్యక్తి, ఆయన జన్మించేనాటికి మక్కా నగర జనాభా సంఖ్య 60 వేలు).

"ఆయన ఇరవై ఆడ, మగ ఒంటెలు మీద సవారీ చేస్తారు. అమోఘమయిన వారి కీర్తి స్వర్గలోకం దాకా పాకుతుంది. ఈ మహర్షి 100 బంగారు నాణెములు కలిగి ఉంటారు."

(ఒంటెల మీద పయనించిన మహర్షులు మన భరత ఖండంలో కనిపించరు. అందుచేత అది ముహమ్మద్ ప్రవక్తను ఉద్దేశించి రాసిన మాటలై వుంటాయి. 100 బంగారు నాణెములు- అరేబియా వదిలి అబిసీనియాకు వలస వెళ్ళిన 100 మంది ప్రవక్త శిష్యులు అని అర్థం.)

"10 ముత్యాల హారాలు-300 అరబ్బీ గుర్రాలు 10 వేల పశువులు వుంటాయి."

(మహాప్రవక్త చేత అమరలోకపు వాసులుగా ప్రకటింపబడిన 10 మంది భక్తుల గూర్చి చెప్పినదే 10 ముత్యాల హారములు. మహిమాన్వితుడైన ప్రవక్త సలిపిన ప్రథమ యుద్ధంలో వున్న 313 మందిని యుద్ధ అశ్వాలుగానూ, ఆయన వెంటవున్న 10 వేల మంది అనుయాయులను 10 వేల పశు సంపదగానూ చిత్రించబడినట్లుగా మౌల్వీ ముహమ్మద్ ఉమర్ చెపుతున్నారు.

"మహాప్రవక్తను విశ్వకారుణ్య స్వరూపుడుగా దివ్యఖుర్ఆన్ నిర్వచిస్తున్నది.

ఋగ్వేదంలో ఈ ప్రపంచాన్ని పరిరక్షించిన పదివేల మంది పేర్లను పేర్కొన్నారు. అటువంటి వారిలో ఈ మహోత్తమ నాయకుని - ఒకరిగా పేర్కొన్నారు.

అనస్వన్తా సత్పతిర్ మామహే మే గావా చేతిష్ఠో
త్రైవృష్ణో అగ్నే దశభిః సహస్రైర్ వైశ్వానర త్ర్యరుణ శ్చికేత

(ఋగ్వేదం-మండలంః5ః సూక్తంః27ః మంత్రంః1)

ఈ విధంగా సంస్కృత భాషలో కూడా మామహే అనియు 'ముహమ్మద్' అనియు పిలువడం, స్పష్టంగా చెప్పబడి వుంటం మిక్కిలి ఆశ్చర్యమూ- అనూహ్యమూ!

('నేను ఆరాధించే ఇస్లాం' నుండి)

హాఫిజ్ ఎస్.ఎమ్ రసూల్






# మసహ్



"శరీరావయవాలను నీళ్లతో కడగటానికి వీలు లేనప్పుడు లేక నీళ్ల ఉపయోగం వల్ల నష్టం కలిగే ప్రమాదమున్నప్పుడు ఇస్లామీయ షరీఅత్ ఆయా భాగాలను తడిచేత్తో తుడుచుకోవడానికి అనుమతినిస్తోంది. ఇలాంటి సౌకర్యాలు, సౌలభ్యాలు ఇస్లాం ప్రకృతి ధర్మమని రుజువు చేస్తున్నాయి".

మేజోళ్ళను ధరించిన తర్వాత కాళ్ళను నీటితో కడిగే బదులు వాటిపై మసహ్ చేసుకోవచ్చుని దైవప్రవక్త (స) విధానం (సున్నత్) ద్వారా బోధపడుతుంది. హాఫిజ్ ఇబ్నె హజర్ (రహ్మలై) ఇలా రాస్తున్నారు: దైవప్రవక్త (స) నుంచి నేటి వరకు తరతరాలుగా ఎంతో మంది ఉల్లేఖులు మేజోళ్ళ పై మసహ్ చేసే విధానం గురించి వివరిస్తూ వచ్చారు. దైవప్రవక్త (స) అనుచరుల్లో దాదాపు ఎనభై మంది దీనిని ఉల్లేఖించారు. వారిలో అషరయె ముబష్షిరహ్ (ఇహలోకంలోనే స్వర్గసుఖాల శుభవార్త పొందిన పది మంది అనుచరులు) కూడా ఉన్నారు. హదీసువేత్తల ఒక పెద్ద సమూహం ఈ విషయాన్ని ధృవీకరించింది.

## మేజోళ్ళను తడిచేత్తో తుడచుకోవటం

మేజోళ్ళపై మసహ్ చేసుకోవడానికి షరీఅత్ అనుమతించింది.
హజ్రత్ ముగీరా బిన్ షోబా (రజి) కథనం: ఒకసారి దైవప్రవక్త (స) వుజూ చేస్తూ తన మేజోళ్ళను, పాదుకులను తడిచేత్తో తుడుచుకున్నారు (మసహ్ చేసుకున్నారు). (తిర్మిజీ)

## మసహ్ అనుమతికి షరతు

మేజోళ్ళు వుజూ చేసుకున్న తర్వాత ధరించి ఉన్నప్పుడు మాత్రమే వాటిపై మసహ్ చేసుకోవడానికి అనుమతి ఉంటుంది.

(బుఖారీ-ముస్లిం)

## మసహ్ గడువు

స్థానికుడికి ఒక పగలు ఒక రాత్రి (అంటే 24 గంటలు), ప్రయాణికుడికి మూడు పగళ్ళు, మూడు రాత్రుల వరకు మేజోళ్ళపై మసహ్ చేసుకునే అనుమతి ఉంది. (ముస్లిం – అబూ దావూద్)

ఉదాహరణకు స్థానికుడైన ఒక వ్యక్తి ఉదయం ఫజ్ర్ నమాజుకు ముందు వుజూ చేసి మేజోళ్ళు తొడుక్కున్నాడనుకోండి. నమాజు తర్వాత అతను మల మూత్ర విసర్జనకు వెళ్ళి వచ్చాడు. మల మూత్ర విసర్జన వల్ల అతని వుజూ భంగమయింది. కనుక ఇప్పుడతను సరికొత్త వుజూ చేసుకోవాలి. అయితే అతను మేజోళ్ళు తీసి కాళ్ళు కడుక్కోవాల్సిన అవసరం లేదు. కేవలం తడిచేత్తో వాటి మీద తడుమకుంటే సరిపోతుంది. ఈ విధంగా మర్నాడు ఉదయం ఫజ్ర్ నమాజుకు ముందు వరకు ఎన్నిసార్లు వుజూ భంగమయినా మేజోళ్ళు తీయకుండా వాటి మీద మసహ్ చేసుకుంటూ ఉండవచ్చు.

**గమనిక:** మరుగుదొడ్డిలో వెళ్ళేటప్పుడు పట్టి మేజోళ్లతో కాకుండా అవి తడవకుండా ఉండటానికి చెప్పులు వేసుకుని వెళ్ళాలి.

## మసహ్ చేసుకునే పద్ధతి

మేజోళ్ళ పైభాగంలో తడి చేతుల్తో మసగ్ చేసుకోవాలి. అరికాలికి గాని, గిలకలవైపు గాని మసహ్ చేసుకుంటే ఆ మసహ్ నెరవేరదు.

(అబూ దావూద్)

## మసహ్ భంగమయ్యే పరిస్థితులు

1) మసహ్ గడువు ముగిసినప్పుడు. 2) మేజోళ్ళను తీసివేసినప్పుడు. 3) గుసుల్ చేయటం అనివార్యమయ్యే పరిస్థితుల్లో.

**గమనిక:** వుజూ అనివార్యమయ్యే సందర్భాల్లో మేజోళ్ళను తీసి కాళ్ళు కడుక్కోవాల్సిన అవసరం లేదు.

# సీరత్ క్విజ్



ప్రశ్న: దైవప్రవక్త (స) అబిసీనియాకు వలస పోవాలని ఆదేశమెందుకిచ్చారు?

జ): అబిసీనియా రాజు చాలా మంచివాడని, అన్ని విధాల ఆదరిస్తాడని, అక్కడ ముస్లింలకు మనశ్శాంతి లభిస్తుందని భావించి దైవప్రవక్త (స) అబిసీనియాకు వలస పోవాలని ఆదేశించారు.

ప్రశ్న: అబిసీనియా రాజు పేరేమిటి?

జ): అస్మహ్ నజాషీ.

ప్రశ్న: మొదటి బృందం అబిసీనియాకు ఎప్పుడు వలస పోయింది?

జ): దైవ దౌత్యం లభించిన 5వ సంవత్సరం రజబ్ నెల సహాబాకు చెందిన మొదటి జట్టు అబిసీనియా వైపునకు బయలుదేరింది.

ప్రశ్న: అబిసీనియాకు వలసపోయే మొదటి బృందంలో ఎంత మంది ఉన్నారు?

జ): పన్నెండు మంది మగవారు మరియు నలుగురు మహిళలు.

ప్రశ్న: ఎవరి నాయకత్వంలో ఈ జట్టు ప్రయాణమైంది?

జ): ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (రజి) ఈ బృందానికి నాయకులు. ఆయన వెంట ఆయన సతీమణి, దైవప్రవక్త (స) కుమార్తెయగు రుఖయ్యా (ర) కూడా ఉన్నారు.

ప్రశ్న: దైవప్రవక్త (స) వారిద్దరి గురించి ఏమన్నారు?

జ): దైవప్రవక్త (స) వారి గురించి: ఇబ్రాహీమ్ (అ) మరియు లూత్ (అ) తరువాత అల్లాహ్ మార్గంలో హిజ్రత్ చేసిన ప్రథమ దంపతులు వారు అని అన్నారు.

ప్రశ్న: ఈ విషయం తెలిసిన ఖురైష్ తరువాత ఏమి చేశారు?

జ): ఖురైష్ నాయకులకు ఈ విషయం తెలిసిన తరువాత వారు ఆ జట్టుని వెంటాడి సముద్ర తీరం వరకు వెళ్ళగలిగారు. కాని అప్పటికి సహాబా (ర) అబిసీనియా వైపునకు వెళ్ళిపోవడం వలన తిరిగి వచ్చేశారు.

# మానవతా మూర్తితో ముఖాముఖి

శాంతి ప్రియ

- స్వాతంత్ర్యం అంటే?
- పట్టపగలు నిలువు దోపిడి చేసి
  అర్థ రాత్రి స్వాతంత్ర్యం ఇచ్చారు – తెల్లవాళ్ళు
  నిశి రాత్రి స్వాతంత్ర్యం పుచ్చుకుని
  నిషాలతో తూలుతున్నారు మనవాళ్ళు.
- మంచి, చెడులంటే?
- పుణ్యాత్ములు చచ్చి కూడా ప్రజల హృదాయాల్లో జీవిస్తారు
  పాపాత్ములు బ్రతికుండి కూడా జనం దృష్టిలో చస్తారు.
- పేదవాడు?
- బ్రతుకు దారి గోదారి, ఎటు చూసినా ఎడారి.
- వివేకవంతుడు?
- రేపటి కోసం ఈ రోజే సిద్ధంగా ఉండేవాడు
  ఈ రోజు పనిని రేపటికి వాయిదా వేయనివాడు.
- మానవతావాది?
- ప్రజావేదనల్ని పలుకరించినవాడు
  అన్నార్తుల ఆక్రందనల్ని
  అక్షరాలతో వినిపించినవాడు
  ప్రజా శ్రేయం కోసం ప్రాణాలిచ్చినవాడు
  నిజ ప్రభువు ఆదేశాల్ని శిరసావహించినవాడు.
- పనికిమాలిన యువతరం?
- అమ్మా – నాన్నల ఆస్తులు తింటూ
  ఫ్యాషన్ జీన్సులు వేసి
  బజార్లలో షికార్లు చేసి
  బస్ స్టాపుల్లో వేచి చూసి
  సుఖాల సఖులతో తిరుగుతూ
  క్లాసుకు రాక – పాసు కాక
  అధోగతి పాలవుతున్న యువకులు.
- మనిషంటే?
- స్పందించే హృదయం ఉన్నవాడే నిజమైన మనిషి–
  మనసున్న మనిషి – నికార్సయిన మహా మనీషి!
- మీ సూక్తి?
- చీకూ చింతలతో
  చితికిపోవడం కన్నా
  చేతనైన మంచి చేసి
  చిరు దీపం వెలిగించడం మిన్న.
- మీ గీతం?
- సర్వమానవ సౌభ్రాతృత్వం నాగీతం
  కామాంధుల పాలిట కొరడా నాగీతం
  దుర్జనుల పాలిట సమర శంఖం నాగీతం
  సజ్జనుల పాలిట సమరస సంగీతం నాగీతం
  ఎదిగే సూర్యునికి సంకేతం నాగీతం
  ప్రగతి పథంలో పయనించే రథం నాగీతం.

డా.బద్దేలి (ప్రొద్దుటూరు)



# ఖత్నా

**ప్రశ్న: ముస్లింలు ఒంటికి కూర్చున్నప్పుడు కూడా మూత్ర శుద్ధిని పాటిస్తారు. ఎందుకో అర్థం కాదు.**

జ: ఇందులో అర్థం కానిది ఏముంది!? మలమూత్రాదాలు అశుద్ధ పదార్థాలు కదా.మూత్రంలో కూడా అశుద్ధ పదార్థాలతో కూడా రోగకారక జీవకణాలు ఉండవచ్చు. శరీరానికి పనకిరాని వ్యర్థ పదార్థాలను అల్లాహ్ దయవల్ల ఈ శరీరమే విసర్జించే ఏర్పాటు ఉంది. అలా మూత్రనాళం ద్వారా బయటకు పంపబడిన మురికి విసర్జ నానంతరం అంగం చివర్లో అంటి పెట్టుకొని ఉండటానికి అవకాశముంది. ఆ కొద్దో గొప్పో మురికిని కూడా వదిలించుకోవడం కోసం మూత్రశుద్ధిని పాటించమంటుంది ఇస్లాం.

**ప్రశ్న: ఇస్లాంలో 'సుంతి' లేక 'సున్నతి' చేయించుకోవాలనే నియమముంది. అలా దేవిడిచ్చిన శరీరభాగాన్ని ఛేదించడం వల్ల కలిగే లాభమేమిటి?**

జ: గోర్లు, వెంట్రుకలు కూడా దైవ ప్రసాదితాలే. మరి వీటిని ఎందుకు తొలగొస్తున్నారు? ఎందువల్ల? అవి విపరీతంగా పెరుగుతూ ఉంటే మనిషికి అందవికారం. ఒక్కోసారి ప్రమాదం కూడా. కనుక వాటిని అప్పుడప్పుడు తొలగిస్తూ ఉన్నాము.

## సుంతి లేక సున్నతి

సుంతి లేక సున్నతి చేయించుకునే పురుషునికి మూత్ర విసర్జనానంతరం మూత్ర తడి అనవసరంగా ఉన్న చర్మం క్రింది ఉండిపోయి, దాని క్రింద మురికి చేరే అవకాశముంది. ఆ మురికిని సైన్సులో సెగ్మా (segma) అంటారు. ఆ సెగ్మా సంభోగ సందర్భంగా భార్య యొక్క గర్భాశయానికి తగిలితే ఆమెలో గర్భాశయపు క్యాన్సర్ వ్యాధి రావటానికి అవకాశమెంతైనా ఉంది. దీనిని గూర్చి పశు వైద్య కాళాశాలలో పెథాలజీ డిపార్ట్ మెంటు ( pathology ) హెడ్ మరియు మరియు కొంతకాలం ఆ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పని చేసి రిటర్డ్ అయిన డాక్టరు గంటి - ఏ -శాస్త్రి గారు రచించిన గ్రంథం ఉంది. అది వెటరినరీ డిగ్రీ చదివే విద్యార్థులకు ప్రామాణిక గ్రంథం. అంతేకాదు విదేశాలలో పశువైద్య కళాశాలలో బి.వి.యస్‌సి (B.V.Sc) చదివే విద్యార్థులకు రెఫరెన్స్ బుక్‌గా వారి లైబ్రరీలలో ఉంది. అందులో ఆ గ్రంథ రచయిత డా" గంటి - ఏ -శాస్త్రి గారు ఇలా అంటారు:

యూదులూ, ముసల్మానులూ సుంతి ఆపరేషన్ చేయించుకొంటున్నారు గనుక వారి స్త్రీలలో గర్భాశయపు క్యాన్సర్ సాధారణంగా రాదు. అందువలననే కదా అమెరికాలోని ప్రభుత్వ ఆస్పత్రులలో జన్మించే మగ శిశువులకు తల్లిదండ్రుల అనుమతి, ఇష్టాఇష్టాలతో నిమిత్తం లేకుండానే ఆ చిరు ప్రాయంలోనే సున్నతి చేసే చట్టం అమలులో ఉంది. దాని వల్ల సుఖ వ్యాధులను అరికట్టడం జరుగుతూంది. అందులోని మేలుని గమనించినవారు ప్రభుత్వ వైద్యశాలలోనే గాక, ప్రైవేటు వైద్యశాలలోనూ చేయించుకుంటున్నారు. అంటే ప్రపంచం లోని ఇప్పుడున్న సుఖరోగులందరూ సుంతి చేయించుకోని పురుష వ్యభిచారుల పుణ్యమేనని తెలుస్తూ ఉంది.

అనేక మంది సుఖవ్యాధిగ్రస్తులలో సుంతి చేస్తేగానీ లేక లింగఛేదం చేస్తేగానీ పూర్తిగా వ్యాధి నివారణ చేయలేక పోతున్నారు డాక్టర్లు.



# హజ్రత్ ఫాతిమా (ర.అన్‌హా) - 7

### ఫాతిమా (ర.అన్హా) మరణం:

తండ్రి ఎడబాటును ఎలాగో సహించుకున్నారు కానీ దిగమ్రింగిన దుఃఖం ఆమె జీవితాన్ని కొవ్వొత్తిలా కరిగించసాగింది. ప్రవక్త (స) మరణానికి ఐదు నెలల పిదప 11వ హిజ్రీ, రమజాను నెల 3వ తేది తనువు చాలించారు. ప్రవక్త (స) గారి భవిష్యవాణిననుసరించి ఆయన (స) కుటింబీకుల్లో మొట్టమొదట ఆయన్ను చేరుకున్నవారు హజ్రత్ ఫాతిమా (ర.అన్హా) యే. అప్పటికి ఆమె వయస్సు 29 సంవత్సరాలు.

హజ్రత్ ఫాతిమా (ర.అన్హా) సిగ్గు బిడియం (హయా) కలిగియుండేవారు. మరణానికి ముందు హజ్రత్ అబూ బకర్ (ర) సతీమణియైన అస్మా బిన్తె ఉమైస్ (ర.అన్హా)తో ఆమె ఇలా అన్నారు: "అందరికి కన్పించేలాంటి జనాజాలు నాకిష్టం లేదు. నా మరణానంతరం షబ్బాలో స్త్రీల జనాజాకు పరదాలు వేసి తీసికెళ్ళినట్లు నా జనాజ (శవపేటిక)ను తీసుకెళ్ళండి. ఖర్జూరపు కర్రలను తెప్పించ్చి వేయగా అది పరదాగా మారిపోయింది. నా జనాజా ఇలాగే చేయండి" అని సలహా ఇచ్చారు. ఆమె మరణం పిదప ఆమె చెప్పినట్లే చేశారు. ఆనాటి స్త్రీలందరికీ ఆ పద్ధతి చాలా నచ్చింది కనుక ఆనాటి నుండి ఇస్లామీయ పరంగా అదే పద్ధతిని అవలంభించబడింది. ఆ తరువాత హజ్రత్ జైనబ్ (ర.అన్హా) కూడా అలాగే తీసుకెళ్ళబడ్డారు.

### హజ్రత్ ఫాతిమా (ర.అన్హా) ఆస్తి:

హజ్రత్ ఫాతిమా (ర.అన్హా)గారి వివాహంలో ప్రవక్త (స) ఇచ్చిన వస్తువులు ఒక నూలు మంచం, తోలు పరుపు, రెండు కుండలు, రెండు ఇసుర్రాళ్ళు. వాటన్నింటిలో ఇసుర్రాళ్ళు తప్ప ఏమీ మిగల్లేదు.

### హజ్రత్ ఫాతిమా (ర.అన్హా) సంతానం:

హజ్రత్ ఫాతిమా (ర.అన్హా) అయిదుగురు పిల్లల తల్లి. హసన్, హుసైన్, ముహ్సిన్, ఉమ్మె కుల్సూమ్, జైనబ్. ముగ్గురబ్బాయిలు ఇద్దరమ్మాయిలు. ముహ్సిన్ బాల్యంలోనే మరణించారు. హజ్రత్ హసన్ హుసైన్‌లు చాలా గొప్ప వ్యక్తిత్వాలతో ప్రఖ్యాతిగాంచారు. ప్రవక్త (స) వారి సంతానంలో హజ్రత్ ఫాతిమా (ర.అన్హా) ద్వారానే వారి కుటుంబం నడిచింది. వారే సయ్యిద్‌లుగా పేర్కొనబడ్డారు.

### హజ్రత్ ఫాతిమా (ర.అన్హా) ప్రతిభాశీలి:

అల్లాహ్ సుబ్హానహూ తఆలా ద్వారా సమస్త స్త్రీ జాతిలో పవిత్ర స్త్రీలుగా పేర్కొనబడిన వారిలో ప్రవక్త ముహమ్మద్ (స) హజ్రత్ ఫాతిమా (ర.అన్హా) నామాన్ని కూడా పేర్కొన్నారు. స్త్రీల అనుసరణకు వారు చాలన్నారు. అదే కాక ప్రవక్త (స) ఇలా ప్రవచించారు: "ఫాతిమా నా శరీర భాగము. ఎవరైతే ఆమెను అసంతృప్తి పరుస్తారో వారు నన్ను అసంతృప్తి పరచినట్లు. మరెవరైతే ప్రవక్తను అసంతృప్తి పరుస్తారో వారు ప్రళయ దినాన అపాయంలో పడినట్లే. ప్రవక్తను అసంతృప్తి పర్చేవారు అల్లాహ్ క్రోధాన్ని ఆహ్వానించినట్లే.

గొప్ప ఇస్లామీయ విద్వాంసులలో ఒకరుగా పరిగణించబడే విశ్వాసుల మాత హజ్రత్ ఆయిషా (ర.అన్హా), హజ్రత్ ఫాతిమా (ర.అన్హా) వ్యక్తిత్వాన్ని గూర్చి తెలియపరుస్తూ ఇలా అన్నారు: "నేను ఫాతిమా వంటి మంచి వ్యక్తిత్వాన్ని ఆమె తండ్రిలో తప్ప మరెవ్వరి లోనూ చూడలేదు. ఫాతిమా వంటి సూటిగా మాట్లాడే వారిని ఆమె తండ్రిని తప్ప ఎవరినీ ఎరుగను.

హజ్రత్ ఆయిషా (ర.అన్హా) శిష్యులొకరు, "ప్రవక్త (స) ఎవరిని ఎక్కువ ప్రేమించేవారు?" అని (తప్పసరిగా హజ్రత్ ఆయిషా (ర.అన్హా) గారే అయిఉంటారన్న ఉద్దేశంతో) ప్రశ్నించారు. కానీ హజ్రత్ ఆయిషా (ర.అన్హా) గారు "ప్రవక్త (స) ఫాతిమాను ఎక్కువ ప్రేమించేవారు" అన్నారు. తరువాత తమ జవాబును బలపరుస్తూ ఇలా అన్నారు: "ఫాతిమా అలవాట్లు అచ్చం ప్రవక్తవే. ఆమె తండ్రిని కలవడానికి వచ్చినప్పుడల్లా ఆయన (స) లేచి నిలబడి మరీ స్వాగతించేవారు. దగ్గరకు వెళ్ళి ఆమె నుదుట ముద్దాడేవారు, తమ ప్రక్కన కూర్చోబెట్టుకునేవారు. ప్రవక్త ముహమ్మద్ (స) ఫాతిమా వద్దకు వెళ్ళినా ఫాతిమా కూడా అలాగే లేచి నిలబడి, తండ్రి నుదుట ముద్దు పెట్టుకుని తాను కూర్చున్న చోటుని వారికి (స) ఇచ్చేవారు.

హజ్రత్ ఆయిషా (ర.అన్హా) ఉల్లేఖించారు: ఒకసారి ప్రవక్త (స) ఫాతిమాను ఇలా ప్రశ్నించారు. "ఓ ఫాతిమా! సయ్యిదున్నిసా (సమస్త స్త్రీ జాతికి ప్రతినిధివని)గా పేర్కొనబడడం నీకిష్టం లేదా?" 'సయ్యిదున్నిసా' అనేది ఫాతిమా (రఅఅ) గారికి ప్రవక్త (స) ఇచ్చిన బిరుదు.




# ఖుర్ఆన్ పోటీల విజేతలకు బహుమతులు

IPC ఆధ్వర్యంలో గత రమజాన్ నెలలో జరిగిన ఖుర్ఆన్ కంఠస్థ పోటీలలో విజేతగా నిలిచిన వారికి 21-01-09 వ తేదీ బుధవారం నాడు హయ్యతుల్ ఖైరియా ఆడిటోరియంలో బహుమతులను ప్రదానం చేశారు. బహుమతులను అందుకున్న మన తెలుగు న్యూ ముస్లిం సోదరులు:-

1. ముహమ్మద్(సిటీ)
2. అబ్దుర్రహీం (ఫాహిల్)
3. అహ్మద్ (కట్టి)

కువైట్‌లోని సులైమాన్ సాలెహ్ రుహైమానీ కుటుంబీకులు గత ఆరు సంవత్సరాలుగా ఏటేటా అరబ్బేతర ముస్లింలు మరియు నవముస్లింల మధ్య IPC ఆధ్వర్యంలో ఖుర్ఆన్ కంఠస్థ పోటీలను నిర్వహించి 4 వేల దీనార్ల నగదు బహుమతులు ఇస్తున్నారు. ఈ పోటీలలో ఇండియా, పాకిస్తాన్, బంగ్లాదేశ్, చైనా, శ్రీలంక, ఫిలిప్పీన్ దేశాలకు చెందిన ముస్లిం బాలలు, వయోజనులు, న్యూ ముస్లిం సోదరులు ఎంతో ఆసక్తిగా పాల్గొంటున్నారు.

బహుమతి ప్రదానం చేసిన వారిలో IPC జనరల్ మేనేజర్ షేఖ్ ముహమ్మద్ ఇస్మాయీల్ అన్సారీ, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ షేఖ్ జమాల్ షత్తి, దావా డిపార్ట్‌మెంట్ రయిస్ షేఖ్ జాసిమ్ సాలెహ్ తదితరులు ఉన్నారు.

## సాగరతీరంలో సరదాగా...

ఇస్లాం ప్రజెంటేషన్ కమిటీ తెలుగు విభాగం ఆధ్వర్యంలో 23-01-2009 తేదీ జుమా నమాజు అనంతరం సాగరతీరంలో విహార యాత్ర నిర్వహించబడింది. ఈ సందర్భంగా న్యూ ముస్లింలు తమవంతు చేసే ధార్మిక, నైతిక, సామాజిక కృషిని విశదపర్చారు.



# హాజీలకు సన్మానం



హజ్ విధిని నెరవేర్చి వచ్చిన తెలుగు న్యూ ముస్లింల (హాజీల)ను 31-12-2008 వ తేదీ సాయంత్రం ఆసిమా బ్రాంచ్ ఆఫీసులో IPC మేనేజ్‌మెంట్ సన్మానించింది.

నెలవంక సంపాదకులు శ్రీ అజీజుర్రహ్మాన్ తొలిపలుకులతో కార్యక్రమం మొదలయింది. అర్కానుల్ ఇస్లాంలోని ఒక ముఖ్య విధిని నిర్వర్తించి వచ్చిన సోదరులు దైవాజ్ఞలను శిరసావహిస్తూ పవిత్ర జీవితం గడుపుతారన్న ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

హజ్ చేసి వచ్చిన సోదరులంతా తమ అమూల్యమైన అభిప్రాయాలను తెలుపుతూ, జీవితాంతం ధర్మపథంలో ముందుకు సాగుతామని ప్రకటించారు.

IPC దాయీ మౌలానా షేఖ్ హబీబుర్రహ్మాన్ జామయి హదీసు ఆధారంగా ప్రసంగిస్తూ హదీసు ఆధారంగా మనిషి సత్కార్యాలలో ముందంజ వేస్తున్నాడంటే, గతంలో అతనివల్ల జరిగిన సత్కర్మకు ప్రభువు సన్నిధిలో ఆమోదముద్ర పొందినట్లు సంకేతమని చెప్పారు.





IPC దాయి మౌలానా సయ్యద్ అబ్దుస్సలాం ఉమ్రీ హాజీలను అభినందిస్తూ, శేష జీవితంలో వారు తీసుకోవలసి జాగ్రత్తలను ప్రత్యేకంగా సూచించారు. ఏ మంచి పని చేసినా దైవప్రసన్నతను చూరగొనటం ఒక్కటే ప్రధాన లక్ష్యం కావాలని నొక్కి వక్కాణించారు. IPC దాయీ షేఖ్ నజీబుద్దీన్ ఖాన్ గారు ఈ సన్మానసభకు కన్వీనర్‌గా వ్యవహరించారు. చివర్లో హాజీలకు బహుమతులు ప్రదానం చేయబడ్డాయి.


# IPC రౌదా (స్త్రీల విభాగం) కార్యక్రమాలు



తెలుగు ముస్లిమేతర సోదరీమణులు IPC రౌదా విభాగ కార్యాలయాన్ని సందర్శిస్తే, వారిని ఆహ్వానించిన తెలుగు ప్రీచర్ సర్వార్ బేగం.



ఉమ్మె కుల్సూమ్‌లోని ఇద్దరు తెలుగు ఉద్యోగినులు ఇస్లామ్ స్వీకరిస్తున్నట్లు ప్రకటించగా, వారికి కలిమా చదివిస్తున్న తెలుగు ప్రీచర్ సర్వార్ బేగం.



ఇస్లాం సందేశాన్ని రంగు రంగుల చార్ట్స్, పెయింటింగ్స్ ద్వారా అలంకరించబడిన "ఇస్లామిక్ ఎగ్జిబిషన్ ఫర్ ఉమెన్స్" లోని ఓ దృశ్యం.

బిలాల్ ఫిలిప్స్

# దేవుడికి కుమారు



దేవుడు మానవుడిగా మార లేదనుకుంటే అతడికి కుమారుడున్నాడా? అనే ఇంకో ప్రశ్న ఉదయిస్తుంది. దేవుడు ఏపనైనా చేయగల సమర్థుడవటం వలన అతడికి కుమారుడిని కలిగి ఉండే శక్తి కూడా ఉంటుంది. ఇటువంటి ప్రకటన దేవుడి ఔన్నత్యాన్ని అతడే సృష్టించిన సామాన్య సృష్టిస్థాయికి దిగజార్చుతుంది. ప్రాణిజీవాలు తమలాంటి చిన్న చిన్న పిల్లలకు జన్మనిచ్చి వాటి పెరుగుదలకు తోడ్పడుతుంటాయి. ఇంకా ఒకవయస్సు వచ్చిన తర్వాత అవే పిల్లల్నికంటూ, తద్వారా పునరుత్పత్తి వ్యవస్థను స్థాపించి తరతరాలుగా సంతానోత్పత్తి జరిగే విధానాన్ని స్థాపిస్తున్నాయి. కుక్కలకు కుక్కకూనలు, పిల్లులకు పిల్లికూనలు, ఆవులకు దూడలు, మానవులకు శిశువులు జన్మిస్తున్నాయి. మరి దేవుడికి జన్మనిస్తున్నదేది? బుల్లిదేవుడా? మరి దేవుళ్ళు తప్పనిసరిగా వేరే దేవుళ్ళకు జన్మనివ్వాలి కదా! అయితే దేవుడికి కుమారుడు పుట్టడానికి మరొక జంట దేవుడు అతడికి భాగస్వామిగా ఉండాలి కదా! ఇకపోతే దేవుడికి కుమారుడు ఉండటం అనేది అతడి అత్యున్నత స్థాయిని దిగజార్చుతున్నది. ఒంటరిగా తనే తన ఇష్టానుసారం సృష్టిస్తున్న సృష్టికి సరిసమానంగా నిలబెడుతున్నది కాబట్టి దేవుడికి కుమారుడు ఉండటమనేది నూటికి నూరు పాళ్ళు అసంభవమైన విషయం.

ఒక్క దేవుడు తప్ప సృష్టిలోని ప్రతీది అతడి ఆజ్ఞల ద్వారా ఉనికిలోనికి వచ్చినదే. దేవుడే సృష్టిగా మారలేదు. అంతేకాకుండా దేవుడిలోని ఏభాగమూ సృష్టిగా మారలేదు. కాబట్టి దేవుడు అతడే సృష్టిస్తున్న సృష్టిగా మారడు మరియు దేవుడు తనలో నుండి సృష్టికి జన్మనివ్వడు. దేవుడు ఎప్పటికీ దేవుడు మాత్రమే. అతడే స్వయంగా సర్వలోక సృష్టికర్త. మానవుడు మరియు విశ్వంలోని ప్రతిదీ కేవలం అతడి సృష్టి మాత్రమే. శూన్యం నుండి సృష్టి ఏవిధంగా మొదలైందనే విషయం మానువులు గ్రహించలేరు. అది వారి ఊహాశక్తికి అందనిది. ఖచ్చితంగా సృష్టిలోని ఎవరి ఊహలకూ అందని పద్ధతిలో దేవుడు తనదైన శైలిలో సృష్టిని ఉనికిలోనికి తెచ్చాడు, తెస్తున్నాడు. కేవలం ఆ ఏకైక దేవుడు మాత్రమే శూన్యం నుండి అన్నింటినీ సృష్టించగల శక్తిమంతుడు. సృష్టి మొత్తంలో ఎవరికీ లేని ఇటువంటి మహత్తరశక్తి అతడి శుభలక్షణాలలోని ఒక ప్రత్యేక లక్షణం. దేవుడి సృష్టి విధానం పూర్తిగా విభిన్నమైనది మరియు మానవుల మేధస్సులన్నీ కలిసి తమకు అందుబాటులో ఉన్నటువంటి కల్పితదేవుళ్ళ శక్తియుక్తులన్నీ ఉపయోగించి ఒక చిన్న ఈగను కూడా సృష్టించలేవు.

"మానవులారా! ఒక ఉదాహరణ ఇవ్వబడుతోంది. దానిని శ్రద్ధగా వినండి. అల్లాహ్‌ను కాదని ఏ దేవుళ్ళను వేడుకుంటున్నారో వారందరూ కలిసి సమైక్యంగా ఒక్క ఈగను సృష్టించదలచినా, అలా చేయలేరు. అంతేకాదు, ఒకవేళ ఈగ వారినుండి ఏదైనా వస్తువును లాక్కుపోయినా, వారు దానిని విడిపించలేరు. సహాయాన్ని అర్థించే వారూ బలహీనులే, సహాయం కోసం అర్థించబడేవారూ బలహీనులే. అల్లాహ్ గొప్పతనాన్ని వారు గుర్తించవలసినవిధంగా గుర్తించలేదు. నిజానికి అల్లాహ్ మాత్రమే శక్తిమంతుడు, గౌరవనీయుడూను." (దివ్య ఖుర్ఆన్ 22: 73,74)

భూలోకానికి పంపబడిన దైవప్రక్తలందరి- అంటే అబ్రాహాం, మోజెస్, జీసస్, ముహమ్మద్ ఇంకా అన్ని కాలాలలోను, అన్ని ప్రాంతాలలోను పంపబడిన (ఈనాటి మానవజాతికి పేర్లు తెలవని) దైవప్రవక్తలందరి సందేశాలలోని సారాంశమిదే. (అల్లాహ్ వారందరిపై శాంతి మరియు దయ చూపుగాక) సత్యసందేశమీనాడు యావత్ మానవజాతి కోసం దేవుడు పంపిన చిట్టచివరి దివ్యగ్రంథమైన ఖుర్ఆన్‌లో మాత్రమే లభిస్తుంది. దివ్యఖుర్ఆన్ ఈ సత్యసందేశాన్ని చాలా స్పష్టంగా మరియు దృఢంగా ప్రకటిస్తుంది. కారణం: అవతరించినప్పటి నుండి అంటే 14 శతాబ్దాల నుండి నేటివరకు ఎటువంటి మార్పులు చేర్పులు లేకుండా యదావిధిగా అసలైన రూపంలో, అవతరించిన భాషలోనే సజీవంగా ఉండగలిగిన ఏకైక దివ్యగ్రంథం ఒక్క ఖుర్ఆన్ మాత్రమే. తనను ఎవరైతే తన సృష్టితో పోల్చుతున్నారో వారికోసం దేవుడు ఇలా ప్రకటిస్తున్నాడు. వారి కోసం దేవుడు ఇలా ప్రకటిస్తున్నాడు:

ఆయనను పోలిన వస్తువు సృష్టిలో ఏదీ లేదు. (ఖుర్ఆన్-42: 11)

ఎవరైతే తనకు కుమారుడున్నాడని అంటున్నారో వారి కోసం దేవుడు దివ్యఖుర్ఆన్‌లో ఇలా ప్రకటిస్తున్నాడు.

"ఎవరినైనా కుమారునిగా చేసుకోవటమనేది కరుణామయుని ఔన్నత్యానికి తగినది కాదు." (19:22)

ఎవరైతే దేవుడు విశ్వలోకాన్ని తన శరీరభాగాలలోనుండి సృష్టించాడని అంటున్నారో వారికోసం దేవుడు ఇలా ప్రకటింస్తున్నాడు.

# డున్నాడా?



**"ఆయన ఏదైనా చేయదలచుకున్నప్పుడు దాన్ని కేవలం అయిపో అని మాత్రమే ఆజ్ఞాపిస్తాడు, అంతే అది అయిపోతుంది.** (36: 82)

బహుదైవారాధకుల కోసం దివ్యఖుర్ఆన్‌లో దేవుడు ఇలా ప్రకటిస్తున్నాడు.

**..."మరియు మరొక దేవుడెవ్వరూ ఆయనతో పాటు లేడు. ఒకవేళ అలా అయితే, ప్రతి దేవుడు తన సృష్టిని తీసుకుని వేరుపడిపోయేవాడు..."** (23:91)

దేవుడు నాస్తికులను ఈ విధంగా ప్రశ్నిస్తున్నాడు.

**"వారు సృష్టికర్త లేకుండా తమంతటే తామే పుట్టారా? లేక వారు తమకు తామే సృష్టికర్తలా?"** (52:35)

దైవప్రవక్త జీసస్ మరియు ఆయన తల్లి మర్యం (వారిపై శాంతి కలుగుగాక) ల గురించి తేటతెల్లపరిచే విధంగా అత్యంత సులభమైన పదాలలో దేవుడు ఇలా ప్రకటించాడు.

**"వారు ఉభయులూ భోజనం చేసేవారు."** (5:75)

దేవుడు మానవుడిగా మారలేదనే సిద్ధాంతం ప్రతి మానవుడు గ్రహించవలసిన అత్యంత ముఖ్యమైన సిద్ధాంతం. ఎందుకంటే ఇస్లాం ధర్మానికి మరియు ప్రస్తుతం ప్రపంచంలో ఉన్న మిగిలిన మతాలన్నింటికీ మధ్య ఉన్న తేడాకు పునాది వంటిదీ సిద్ధాంతం.

ఇస్లాంలో తప్ప మిగిలిన మతాలన్నింటిలోను దేవుడి భావనలు తికమక పెట్టేవిగా ఉన్నాయి. అర్థం చేసుకోవలసిన ప్రధానమైన విషయమేమిటంటే దేవుడు మానవుడిగా మారలేదు. దేవుడు ముమ్మాటికీ ఒక్కడే. అతడి ఏకత్వంలో ఎవరికీ భాగస్వామ్యం లేదు.

కేవలం అతడు మాత్రమే తన సృష్టితో ఆరాధింపబడటానికి యోగ్యుడు. మానవుడే దేవుడని లేదా మానవుడు కూడా దేవుడిగా మారగలడని నమ్మి మరియు అటువంటి మానవుడినే ఆరాధించటం అనేది భూలోకంలో మానవుడు చేయగలిగిన ఘోరాతి ఘోరమైన పాపిష్టి పని మరియు దుష్టచర్య. ముక్తిమార్గానికి పునాదిలాంటి విషయాన్ని అర్థం చేసుకోవటం చాలా అవసరం. దీన్ని అర్థం చేసుకోకుండా మోక్షం పొందలేరు. కాని మోక్షం పొందటానికి కేవలం ఇది మాత్రమే సరిపోదు. నిజమైన, సరైన విశ్వాసాన్ని ఆచరణలోనికి తీసుకురావాలి. కేవలం ప్రపంచ జ్ఞానపరిధిలోనే ఉండిపోయినట్లైతే అదే అంతిమ విశ్వాసంగా మారిపోయే ప్రమాదమున్నది. ఏ మానవుడైనా గాని సరైన విశ్వాసం అధారంగా ఉత్తమమైన జీవితం గడుపుతూ ముక్తి పొందటానికి ప్రయత్నించాలి. నిజమైన దేవుడెవరు? దేవుడు ఏనాడూ మానవుడిగా మారలేదు మరియు ఎప్పటికీ అలా మారడు అనే ప్రకటనలోని సత్యాన్ని తెలుసుకోవటంతోనే ముక్తిమార్గంలో ప్రయాణించటం ప్రారంభమౌతుంది.

**"ఓ అల్లాహ్! మాకు ఋజుమార్గం చూపించు- నీవు అనుగ్రహించినవారూ, నీ ఆగ్రహానికి గురికానివారూ, మార్గభ్రష్టులు కానివారూ అనుసరించిన మార్గం."** (1:6-7)

# నెలవంక ఉత్తరాలు

## మరుపురాని మధుర స్మృతులు

ఎట్టకేలకు దేవుడి అనుగ్రహంతో పవిత్ర మక్కా మదీనాలు సందర్శించాను. కువైట్ నగర శివారు ప్రాంతమైన కబ్ద్‌లో ఉన్న నేను గురువు అబ్దుస్సలాం గారి ద్వారా ఇస్లాం స్వీకరించాను. రమజాను మాసంలో ఐపిసి వారి సహారంతో ఉమ్రా యాత్ర అవకాశం కలిగింది. పశ్చాత్తాప కన్నీటితో కాబా ప్రదక్షిణ చేశాము. మఖామె ఇబ్రాహీమ్ వద్ద రెండు రకాతుల నఫిల్ నమాజు చేశాము. సఫా మర్వాల మధ్య సయీ చేశాము. ఈద్ నమాజు కూడా పవిత్ర కాబా దగ్గర చేసు కున్నాము. ఈద్ శుభాకాంక్షలు తెలుపు కున్నాము. నాకు తెలిసొచ్చింది ఏమిటంటే అక్కడ ధనిక-బీద తారతమ్యాలు లేవు. తెలుపు-నలుపు తేడాలు లేవు. అంతర్యాల్లో కల్మషాన్ని కడిగివేసే ఆ పవిత్ర వాతావరణం అనిర్వచనీయం, అమోఘం. కొన్ని లక్షల మంది జనం కన్నీటి తడిని చూశాం. ఏది ఏమైనా ఐపిసి వారి సహాకారం లేనిదే ఆ పుణ్య ప్రదేశానికి వెళ్ళ లేము. ఎక్కడో ఉన్న నా చీకటి జీవితానికి వెలుగు చూపిన మా ఐపిసి పెద్దలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

-అహ్మద్ - కబ్ద్



## ఈ వెలుగు విస్తరించాలి

గత నెల నెలవంకలో 'ఒకరి పాపానికి ఇంకొకరు బలి...' అనే వ్యాసంచాలా చక్కగా ఉంది. ప్రళయ గర్జనలో అబ్దుల్ ఖాదిర్ ఉమ్రీ గారు ప్రళయం ఎంత భయంకరంగా ఉంటుందో వివరించారు. అలాగే 'సుఖ సంసారం', 'జియోనిస్టుల ఫిత్నా' వ్యాసాలు పరిస్థితులకు అద్దం పడుతూ ఎంతో చక్కగా ఉన్నాయి. ఇలా చెప్పుకుపోతే ఎన్నో విశేషాలు. గల్ఫ్ నుండి వెలువడుతున్న ఏకైక తెలుగు మాస పత్రిక 'నెలవంక' వెలుగులు నేల నాలుగు చెరగులా వ్యాపించాలని, అజ్ఞానాంధకారాల్ని తొలగించాలని అల్లాహ్‌తో దుఆ చేస్తున్నాను. సంపాదకుల వారికి మరియు పండితులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు.

-ఆమిర్

## చేసిన నిర్వాకం చాలు

- శాంతి ప్రియ

సభ్యత గొంతు నొక్కేసి
సంస్కార ఊపిరి ఆపేసి
మానం ఉరి తీసేసి
మర్యాద మంట గలిపేసి
చేసిన నిర్వాకం చాలు -నీవు చేసిన నిర్వాకం చాలు

విశృంకల విష సంస్కృతి పెంచేసి
పాశ్చాత్య ఫ్యాషన్ ముసుగేసి
అందాల పోటీలో వివస్త్రను చేసి
అతివలు అభిమానం అమ్మేసి
ప్రజ్ఞ ప్రక్కనబెట్టి అందం అర్హతగా చేసి
సిగ్గు సిరిని వదిలేసి
లజ్జా మానం తగలేసి
చేసిన నిర్వాకం చాలు -నీవు చేసిన నిర్వాకం చాలు

ధనస్వామ్యాన్ని జన సామాన్యంపై నెట్టేసి
అపవిత్ర ప్రవృత్తికి నాంది వేసి
ధనాన్ని దైవంగా చేసి
కూలి బ్రతుకుల్ని కూల్చేసి
కూడు గూడు అన్నీ లాగేసి
నీతి గొంతు నొక్కేసి
న్యాయం ఊపిరి తీసేసి
చేసిన నిర్వాకం చాలు -నీవు చేసిన నిర్వాకం చాలు



## రచయి (త్రు) లకు మనవి

'నెలవంక' మీ వ్యాసాలను ఆహ్వానిస్తోంది. అయితే క్రింది విషయాలను గమనించగోర్తాము-

- వ్యాసం ఏ4 సైజు పేజీలో మాత్రమే స్పష్టంగా వ్రాయాలి.
- వ్యాసం ఏ4 సైజు పేజీలో 4 పేజీలకు మించకుండా ఉండాలి.
- రచన మీ చేతి వ్రాతలోనే ఉండాలి.
- పేజీకి ఒక వైపున మాత్రమే స్పష్టంగా వ్రాయాలి.
- రెండు పంక్తుల మధ్య చాలినంత స్థలం వదలాలి.
- 'నెలవంక' ఆశయాలకు విరుద్ధంగా ఉన్న రచనలు స్వీకరించబడవు.
- అనువాద వ్యాసాలుంటే, అవి ఏ పత్రిక లేక ఏ పుస్తకం నుండి అనువదించినదీ వివరంగా తెలియపరచాలి.
- ఒకవేళ ఏదైనా పుస్తకం నుండి విషయాన్ని సేకరించినపుడు ఆ పుస్తక వివరాలు కూడా నమోదు చేయాలి - అన్యథా అట్టి రచనలు స్వీకరించబడవు.

# వివేచన

## ఆనందమంటే..!

**మీరు ప్రగతి సాధించినా, సంతోషంగా ఉన్నా ఇతరులు అసూయ పడవచ్చు.**


**అయినా...**

**మీరు సంతోషంగానే ఉండండి!**

**హజ్రత్ అబూ ఉమామ(ర) ప్రకారం ఒక వ్యక్తి వచ్చి**
విశ్వాసం" అంటే ఏమిటి ప్రవక్తా ! అని అడగ్గా దానికి మహాప్రవక్త ముహమ్మద్ (స) ఇలా అన్నారు: ఎప్పుడైతే మంచి పని నిన్ను ఆనందపరుస్తుందో, చెడు నిన్ను బాధపెడుతుందో అప్పుడు నీవు "విశ్వాసుడివి".

**(ముస్నద్ అహ్మద్)**

- అబూ షద్మాన్



# ప్రకాశిస్తున్న స్వర్ణ భారత్



ప్రపంచ స్థాయి ఆటల్లో స్వర్ణల
పంట పండిస్తున్న భారత్



ప్రపంచంలోని బంగారంలో
5 వ వంతు భారత్‌లోనే



మేధో మంత్రికులలో
"గణిత భారత్"



బుల్లెట్ వేగంతో దూసుకుపోతున్న భారత రైల్వే
ప్రపంచంలోనే అత్యంత పెద్ద ప్రభుత్వ యాజమాన్య సంస్థ



భారత క్రికెట్ జట్టును "దృఢమైన ప్రహరి గోడ" గా
పేరు తెచ్చిన రాహుల్ ద్రావిడ్



నిలకడగా రాణిస్తున్న భారత ఆర్థిక అభివృద్ధి
యూ.ఎస్ తర్వాత భారత్‌లోనే అతిపెద్ద స్టాక్ మార్కెట్